జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 78 | హైదరాబాద్, జనవరి 06 బుధవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# కరోనా వ్యాక్సిన్‌పై.. కేంద్రం శుభవార్త

## భారత్‌లో మరో పది రోజుల్లో మొదలుకానున్న కోవిడ్-19 వ్యాక్సిన్ డ్రైవ్

## వారం రోజుల్లో తెలంగాణకు కరోనా వ్యాక్సిన్:హెల్త్ డైరెక్టర్..!




న్యూఢిల్లీ,జనవరి 05, ప్రజాపాలన :భారత్‌లో కరోనా వ్యాక్సిన్ పంపిణీ ఎప్పుడనే విషయంపై ఇప్పటివరకూ నెలకొన్న తర్జనభర్జనకు కేంద్రం ఫుల్‌స్టాప్ పెట్టింది. భారత్‌లో కరోనాను ఎదుర్కొనేందుకు వ్యాక్సిన్ సిద్ధమైందని ప్రజలకు కేంద్రం శుభవార్త చెప్పింది. పది రోజుల్లో కరోనా వ్యాక్సిన్ ఇచ్చేందుకు సిద్ధమని కేంద్రం ప్రకటించింది. వ్యాక్సిన్ అత్యవసర వినియోగ అనుమతి ఇచ్చిన 10 రోజుల్లో టీకాలను ప్రజలకు ఇవ్వనున్నట్లు తెలిపింది. డ్రైరన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా టీకాల పంపిణీకి కేంద్రం ఇప్పటికే ఏర్పాట్లు చేసింది. జనవరి 13 నుంచి భారత్‌లో కరోనా వ్యాక్సిన్ అందుబాటులోకి రానున్నట్లు కేంద్రం తాజా ప్రకటనతో స్పష్టమైంది. ఆస్ట్రాజెనెకా కోవిషీల్డ్ వ్యాక్సిన్, భారత్ బయోటెక్ కోవ్యాక్సిన్ అత్యవసర వినియోగానికి డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా గత ఆదివారం అనుమతినిచ్చిన సంగతి తెలిసిందే.వ్యాక్సిన్ పంపిణీకి సంబంధించి.. తొలి దశలో భాగంగా హెల్త్ కేర్ వర్కర్లకు, అత్యవసర సేవల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు, వయసు పైబడిన వారికి టీకా ఇవ్వాలని కేంద్రం ఇప్పటికే నిర్ణయించింది. వ్యాక్సిన్ తయారీ సంస్థలు త్వరలో ముంబై, చెన్నై, కోల్‌కత్తా, కర్నల్, హర్యానాలోని ప్రభుత్వ మెడికల్ స్టోర్ డిపోలకు విమానాల ద్వారా వ్యాక్సిన్‌ను తరలించనున్నట్లు కేంద్ర వైద్య ఆరోగ్య కార్యదర్శి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో వెల్లడించారు. అక్కడి నుంచి 37 స్టేట్ వ్యాక్సిన్ స్టోర్లకు తరలించనున్నట్లు తెలిపారు. అక్కడి నుంచి జిల్లాల్లోని వ్యాక్సిన్ స్టోర్స్‌కు తరలించి.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ పంపిణీ మొదలుపెట్టాలని కేంద్రం నిర్ణయించింది.

మిగతా 2లో..



## వణికిస్తున్న బర్డ్ ఫ్లూ.. !

న్యూఢిల్లీ,జనవరి 05, ప్రజాపాలన :కరోనా మహమ్మారి పీడ విరగడ కానే లేదు.. అప్పుడే మరో వైరస్ ఇండియాను వణికిస్తోంది. ఇది గతంలో చాలాసార్లు భయపెట్టిందే. దాని పేరు బర్డ్ ఫ్లూ. ఇప్పుడీ వైరస్ కారణంగానే ఐదు రాష్ట్రాలు హైఅలర్ట్ ప్రకటించాయి. ఈ రాష్ట్రాల్లో వేల కొద్దీ కాకులు ఈ వైరస్ కారణంగా మృత్యువాత పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కేరళ ఇప్పటికే దీనిని రాష్ట్ర విపత్తుగా ప్రకటించి 40 వేల పక్షులను చంపాలని నిర్ణయించింది. ఇక మధ్యప్రదేశ్‌లోని మందసౌర్‌లో 15 రోజుల పాటు చికెన్ సెంటర్లను మూసివేయాలని అధికారులు ఆదేశించడాన్ని బట్టి అక్కడ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక రాజస్థాన్, హర్యానాల్లోనూ వేలాది కాకులు, ఇతర పక్షులు బర్డ్‌ఫ్లూ కారణంగా మృత్యువాత పడుతున్నాయి. తాజాగా హిమాచల్ ప్రదేశ్‌లోనూ పాంగ్ డామ్ సరస్సు దగ్గర 1800 పక్షులు చనిపోయినట్లు గుర్తించారు. ఇవి వారం కిందట మృత్యువాత పడగా.. అవి హెచ్1ఎన్1 ఏవియన్ ఇన్‌ఫ్లెయెంజా వైరస్ వల్లే చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. అటు కర్ణాటక కూడా తాము హైఅలర్ట్‌లో ఉన్నట్లు ప్రకటించింది.

ఎక్కడ మొదలైంది?

తాజాగా ఈ బర్డ్‌ఫ్లూని తొలిసారి రాజస్థాన్‌లో గుర్తించారు. అక్కడ వందల సంఖ్యలో మృత్యువాత పడుతున్న కాకులను చూసి ఆందోళన చెందిన అధికారులు.. వాటి కళేబరాలను పరీక్షించగా బర్డ్‌ఫ్లూ వల్లే అవి చనిపోయినట్లు గుర్తించారు. డిసెంబర్ 25 ప్రాంతంలో తొలిసారి ఈ కాకులు మృత్యువాత పడటం ప్రారంభమైంది. ఝాలావర్, కోటె, బారన్, పాలి, జోధ్‌పూర్, జైపూర్ జిల్లాలకు బర్డ్ ఫ్లూ పాకింది. దీంతో ఝాలావర్ జిల్లాలోని బాలాజీ ప్రాంతంలో అధికారులు ముందు జాగ్రత్త చర్యగా 144 సెక్షన్ విధించారు. ఆ తర్వాత ఈ ఫ్లూ మరో నాలుగు రాష్ట్రాలకు పాకింది.

మిగతా 2లో..

## పీసీసీ చీఫ్ ఎంపికపై మరో ట్విస్ట్



హైదరాబాద్,జనవరి 05, ప్రజాపాలన : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ ఎంపికపై మరో ట్విస్ట్ తెరపైకి వచ్చింది. నాగార్జున సాగర్ ఉపఎన్నిక పూర్తి అయ్యే వరకు పీసీసీ అధ్యక్షుడి ఎంపిక వాయిదా వేయాలని అధిష్ఠానానికి కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి కార్యదర్శి ఎస్ ఎస్ బోస్ రాజుకు, హైకమాండ్ పెద్దలకు జానారెడ్డి ఫోన్ చేశారు. పీసీసీ గొడవ ప్రభావం నాగార్జున సాగర్ ఉప ఎన్నికపై పడుతుందని హస్తిన పెద్దలకు జానారెడ్డి తేల్చిచెప్పారు. ఉప ఎన్నికల ముందు ప్రకటనతో నేతల్లో ఐక్యత లోపిస్తుందని హెచ్చరించారు. జానారెడ్డి విజ్ఞప్తితో పీసీసీ ఎంపిక విషయంలో ఏఐసీసీ తర్జన భర్జనలు పడుతోంది.

మిగతా 2లో..

## ఇండియాకు అమెరికా వార్నింగ్



వాషింగ్టన్,జనవరి 05, ప్రజాపాలన : ఇండియాకు మరోసారి వార్నింగ్ ఇచ్చింది అగ్రరాజ్యం అమెరికా. రష్యాతో ఇండియా చేసుకున్న ఎస్-400 రక్షణ వ్యవస్థ కొనుగోలు డీల్‌పై అమెరికా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ డీల్‌పై ముందుకు వెళ్లాలని నిర్ణయిస్తే ఇండియాపై ఆంక్షలు తప్పవని యూఎస్ కాంగ్రెషనల్ రిపోర్ట్ హెచ్చరించింది. అక్కడి కాంగ్రెస్‌కు రిపోర్ట్ చేసే ది కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్ (సీఆర్ఎస్) ఈ నివేదికను రూపొందించింది. ఇదొక స్వతంత్ర సంస్థ కావడం గమనార్హం. ఈ సంస్థే ఇప్పుడు ఇండియాపై ఆంక్షలు విధించాలని సూచిస్తోంది.

మిగతా 2లో..

## వరల్డ్ ఎకనామిక్ ఫోరం నుంచి

# కేటీఆర్‌కు ఆహ్వానం



హైదరాబాద్,జనవరి 05, ప్రజాపాలన : రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ, పురపాలక శాఖ మంత్రి కే తారక రామారావుకు కొత్త ఏడాది ఆరంభంలోనే అంతర్జాతీయ ఆహ్వానం అందింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) నిర్వహించనున్న ప్రపంచ టెక్నాలజీ గవర్నెన్స్ సదస్సు- 2021లో పాల్గొనాలని మంత్రి కేటీఆర్‌ను డబ్ల్యూఈఎఫ్ ఆహ్వానించింది. ఈ ఏడాది ఏప్రిల్ 5-7 తేదీల మధ్య జపాన్ రాజధాని టోక్యో నగరంలో ఈ సదస్సు జరుగనున్నది. ఈ సదస్సులో వివిధ దేశాల ప్రభుత్వాధినేతలతో పాటు మంత్రులు, వ్యాపార, వాణిజ్య రంగాల ప్రముఖులు భాగస్వాములు కానున్నారు. ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న కోవిడ్-19 సంక్షోభం అనంతరం తిరిగి దేశాలు వృద్ధి బాట పట్టేందుకు ఎమర్జింగ్ టెక్నాలజీల వినియోగం అనే ప్రధాన అంశంపై ఈ సదస్సు జరగనుంది. నాలుగవ పారిశ్రామిక విప్లవంలో ఈ నూతన టెక్నాలజీల వినియోగం ద్వారా పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యాలను

మిగతా 2లో..

## బోరిస్ జాన్సన్ భారత్ పర్యటన వాయిదా..!



లండన్,జనవరి 05, ప్రజాపాలన : బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ తన భారత పర్యటనను వాయిదా వేసుకున్నారు. దేశంలో కరోనా వైరస్ న్యూ స్ట్రెయిన్ ప్రభావంతో భారీగా కేసులు నమోదవుతున్నాయి. కరోనా మహమ్మారిని కట్టడి చేయడానికి జాగ్రత్తలు తీసుకోవాల్సిన నేపథ్యంలోనే బోరిస్ జాన్సన్ తన భారత పర్యటనను వాయిదా వేసుకున్నట్లు తెలుస్తున్నది. ఈ మేరకు ప్రముఖ వార్తాసంస్థ రాయిటర్ ఓ వార్తాకథనం ప్రచురించింది. ప్రతిఏటా జనవరి 26వ తేదీన భారత్ రిపబ్లిక్ డే వేడుకలకు ఒక విదేశీ అదినేతను ముఖ్య అతిథిగా ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తున్నది. అందులో భాగంగానే ఈ ఏడాది రిపబ్లిక్ డే దినోత్సవాలకు బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్‌ను ముఖ్య అతిథిగా హాజరు కావాలని భారత ప్రధాని నరేంద్రమోదీ ఆహ్వానించారు. మోదీ ఆహ్వానాన్ని బోరిస్ జాన్సన్ అంగీకరించారు కూడా. అయితే బ్రిటన్‌లో కరోనా కేసులు మళ్లీ ఉధృతం అవుతుండటంతో గత నెలలోనే భారత్‌లో బోరిస్ జాన్సన్ పర్యటన అనుమానమేనని అధికార వర్గాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. తన పర్యటనను వాయిదా వేసుకున్న సంగతిని భారత ప్రధాని నరేంద్రమోదీకి ఫోన్‌లో బోరిస్ జాన్సన్ చెప్పారని జాన్సన్ అధికార ప్రతినిధి తెలిపారు. ఈ నెలాఖరులో భారత్‌లో పర్యటించలేకపోతున్నందుకు ఆయన విచారం వ్యక్తం చేశారన్నారు.

మన గొంతుక
Private and Confidential
మన హక్కు
మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
A UNIT OF SNEHA GROUP OF ORGANISATIONS
A Community built on Trust Since 2001
website : www.ambedkartv.org
e-mail : ambedkartvchannel2018@gmail.com

సామాజిక బాధ్యతతో మన స్వంత బహుజన మీడియాను నిర్మించుకుందాం.
1. బుద్ధిజం, పూలే, అంబేడ్కరీజాలను బహుజనుల్లో పెంపొందించడానికి
2. బహుజనుల సమస్యలను వెలుగులోనికి తీసుక రావడానికి
3. రాజ్యాధికారాన్ని సాధించడంలో కీలకపాత్ర పోషించడానికి

ఛానల్ 26 నవంబర్ 2020 న ప్రారంభించబడింది

ఇదే మా ఆహ్వానం

బహుజనులు ( అభ్యుదయ వాదులు, కాపు, బలిజ, బి.సి. ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, క్రిష్టియన్ మరియు ఇతర అన్ని కులాల్లోని ప్రగతిశీలురు) అందరు డిపాజిట్ చేసి మీ ఆర్థిక అభివృద్ధితో పాటు సామాజిక అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి.

01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును.

1. సామాజిక బాధ్యత: బహుజనుల ఆత్మగౌరవ సంరక్షణ
2. ఇచ్చిన వాగ్దానం: గత నిర్ణయం ప్రకారం డిసెంబర్6న ప్రారంభించాల్సిన అంబేద్కర్ టీవి ప్రస్తు కరోనా పరిస్థితుల దృష్ట్యా వాయిదా వేయవలసిన అవసరమున్నప్పటికీ గత 20 సంవత్సారాల స్నేహ గ్రూప్ ప్రయాణంలో ఏ కార్యక్రమాన్ని కూడా వాయిదా వేసిన సందార్భలు లేవు. అందువల్ల మూక్ నాయక్ పత్రికకు 100 సంవత్సారాలు పూర్తి అవుతున్న సందర్భముగా రాజ్యాంగాన్ని పరిరక్షించే క్రమంలో రాజ్యాంగ దినోత్సవం రోజైన Constitutional Day నవంబర్ 26. 2020న ప్రారంభించాం
3. ఉచితం: మీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వికేంద్రీకరణ పద్ధతిలో మీడియా అధిపతిగా నియమించబడును. మీ ఐడియాలజీ ప్రకారం మీ అసెంబ్లీ వార్తలను మీరు నియమించిన రిపోర్టర్ ద్వారా పంపండి జర్నలిజాన్ని బ్రతికించి బహుజన అభివృద్ధితో పాటూ దేశాభివృద్ధి జరుగుతుందని నిరూపించండి.

మీకు తెలుసు బ్యాంకులు మనకు అప్పులు ఇవ్వడం లేదని, అందువలన మన బ్యాంకింగ్ వ్యవస్థను మనమే నిర్మించుకొని పేదవారికి అప్పులు ఇవ్వాలనే సంకల్పంతో గత 12 సం॥లు నుండి THE SNEHA MUTUALLY AIDED CO OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LTD దిగ్విజయముగా నడుస్తుంది. 01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును. అందువల్ల మీరు మీ బంధుమిత్రులు 100 మందితో ఒక్కొక్కరు 30 వేల రూపాయిలు డిపాజిట్ చేసి బ్యాంకింగ్ వ్యవస్థ నిర్మాణానికి తోడ్పడినవారికి ఈ ఉచిత (FREE) సౌకర్యం కల్పించబడినది.

మీ డిపాజిట్‌ని ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ లేదా డిపాజిట్ చెయ్యవచ్చు,
రాష్ట్ర ప్రభుత్వంతో రిజిష్టర్డ్ కాబడిన స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్‌లో ఒకటైన
THE SNEHA MUTUALLY AIDED CO OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LTD బ్యాంకు
Account No. 37810035053 SBI, Bazarghat Branch, Hyderabad IFSC Code: SBIN 0005893
ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ లేదా డిపాజిట్ చేసిన తరువాత 7660027682/678/686 నెంబర్లకు సమాచారం ఇవ్వండి.

Sn. Dr. J.B. RAJU IIS-vrs, Managing Director
Shri AREPALLY RAJENDAR, Director - Coordination
Sn. Dr. K. SIVA BHAGYA RAO, IRS-vrs, Founder & Chairman

Social Media :
youtube : https://www.youtube.com/channel/UCdMBr4exmaOKoyJV5NION0w facebook : ambedkartv.telugu
Corporate Office : 6-2-26/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdi-ka-pool, Hyderabad - 4

పక్షికి రెక్కలు లేకుంటే ఎగరలేదు. బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు. - డా॥ బి.ఆర్. అంబేడ్కర్

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

## అవే సమస్యలు మారని సమాధానాలు

## అధికారుల తీరుపై ప్రజా ప్రతినిధుల మండిపాటు





ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి5, ప్రజాపాలన :దేశంలో పార్లమెంట్, రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలకు అయితే ప్రాధాన్యత ఉంటుందో అంతే ప్రాధాన్యత జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఉంటుంది. టిఆర్ఎస్ ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు చేసిన తర్వాత మంగళవారం జరిగిన 6వ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. ప్రజల అభివృద్ధి ఆశల మధ్య కొనసాగిన సర్వసభ్య సమావేశం సమస్యలు పరిష్కారం కాకుండానే ముగిసింది. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాలో కొమురం భీం జిల్లా ఒకటిగా ఉంటుంది. అటువంటి జిల్లాలు అధికారుల పట్టింపులేని తనం ప్రజల అమాయకత్వంతో అభివృద్ధి కుంటుపడుతుంది 42 శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పై కొనసాగిన సమీక్ష కేవలం 11 శాఖలకు మాత్రమే పరిమితం కాగా సమాధానాలు దొరకకుండానే పూర్తయింది. వడ్డేపల్లి గార్డెన్ లో జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోవ లక్ష్మి, అధ్యక్షత వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ పురాణం సతీష్, కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు కోనేరు కోనప్ప, జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సాయగౌడ్, జిల్లా అటవీ శాఖ అధికారి శాంతారాం , జిల్లాలోని జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం జిల్లాలో విద్య వైద్యం తో పాటు మౌలిక వసతులు కూడా అందని ప్రాంతాలు అనేకం ఉన్నాయి. ఇప్పటికీ బాహ్యప్రపంచంతో సంబంధాలు లేకుండా జీవిస్తున్న ఆదివాసీలు జిల్లాలో కనిపిస్తారు. వారందరికీ అభివృద్ధి ఫలాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం తో పాటు అధికారులపై కూడా ఉంది కానీ సర్వసభ్య సమావేశంలో అధికారులు గతంలో రిపోర్ట్ చదవడమే మినహా భవిష్యత్తులో ఏం చేయంగలంగుతారనేది చెప్పలేకపోయారు. దీంతో సర్వసభ్య సమావేశం ఆద్యంతం చప్పగా సాగింది. అలాగే జిల్లాలో ప్రతిపక్ష సభ్యులు లేకపోవడంతో ప్రశ్నించే వారు కూడా కరువయ్యారు.

అవే సమస్యలు మారని సమాధానాలు

కొత్తగా జిల్లా ఏర్పడిన తర్వాత మంగళవారం జరిగిన సమావేశం ఆరవది గత 5 సర్వసభ్య సమావేశాల్లో సభ్యులు వివిధ శాఖల అధికారులు ఏవైతే ప్రశ్నలు అడిగారో, అవే ప్రశ్నలు 6వ సర్వసభ్య సమావేశంలో కూడా సభ్యులు లేవనెత్తారు. అయితే సమాధానాలు మాత్రం అధికారుల వద్ద నుండి యధావిధిగా రావడం శోచనీయం జిల్లాలో అనేక మారుమూల మండలాలు గ్రామాలు ఉన్నాయి. వారికి కనీస సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నప్పటికీ వాటిపై పెద్దగా దృష్టి సారించకపోవడం విధానపరమైన నిర్ణయాలు తీసుకోకపోవడంతో తప్పించుకుని తిరుగుతున్న వివిధ శాఖల అధికారుల పై ప్రజా ప్రతినిధులు కలెక్టర్ స్థాయిలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో వారి సమాధానాలు కూడా మారడం లేదు. వివిధ శాఖల సమీక్ష సందర్భంగా ఈ విషయం వెల్లడైంది.

అధికారుల తీరుపై ప్రజాప్రతినిధుల మండిపాటు

సమావేశంలో ప్రతిపక్ష నాయకులు లేకపోవడంతో అధికార పార్టీకి చెందిన నాయకులే అధికారుల తీరుతో విసుగుచెంది ప్రతిపక్ష నాయకుల వలే వ్యవహరించారు. పంచాయతీరాజ్ విభాగం సమీక్ష సందర్భంగా ఆ శాఖ పరిధిలో రోడ్లు పూర్తి కాకపోవడం పై ఈఈ పై జెడ్పిటిసి సభ్యులతోపాటు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కూడా అసహనం వ్యక్తం చేశారు. అటవీశాఖ అధికారులు నియోజకవర్గంలో వ్యవహరిస్తున్న తీరుపై ఎమ్మెల్యే కోనప్ప ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు, అమాయకులపై అటవీ అధికారులు చేస్తున్న చర్యలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆసిఫాబాద్ తిర్యాని రహదారి డిసెంబర్ కల్లా పూర్తవుతుందని గతంలో ఆర్ అండ్ బి ఈ ఈ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పగా తాజా సమావేశంలో కూడా దీనిపై చర్చ వచ్చిన సందర్భంలో మార్చి వరకు పూర్తవుతుందని ఈ ఈ చెప్పడంతో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఎమ్మెల్యే తో పాటు సభ్యులు మండిపడ్డారు.

ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

సర్వసభ్య సమావేశం సందర్భంగా పెంచికలపేట గ్రామంలో అటవీ అధికారులు తమ కరెంట్ కనెక్షన్ తీసివేసిన విషయాన్ని చర్చించి అధికారులు స్పందించేలా చేసినందుకు బాధితులు ఎమ్మెల్యే కోనప్ప బయటకు వెళ్ళిన తర్వాత ఫంక్షన్ హాల్ ఎదుట ఆయన కాళ్లపై మోకరిల్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఒకింత భావోద్వేగానికి గురయ్యారు.

సభ తీర్మానాలు

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం సందర్భంగా సభ చేసిన తీర్మానాలను చైర్ పర్సన్ కోవా లక్ష్మి చివరలో వెల్లడించింది వీటిలో భాగంగా 1. కొమురం భీం జిల్లా పరిధిలో ప్రారంభంకానున్న నాలుగు వరుసల రహదారికి బండ క్వారీ కి అనుమతులు ఇవ్వనున్నట్లు సభ తీర్మానించింది. 2. ఫిబ్రవరి 1 నుండి జిల్లాలో ఉపయోగించి పడేసే కవర్లను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. 3. జిల్లాలో పనులు త్వరితగతిన పూర్తి చేయని కాంట్రాక్టర్ లను బ్లాక్ లిస్టులో పెట్టాలని సభ తీర్మానించింది.



## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి సందీప్ రెడ్డి మండల శాఖ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి

వెల్గటూర్, జనవరి 05 (ప్రజాపాలన): వెల్గటూర్ కాంగ్రెస్ నాయకులు పట్టభద్రుల ఎం.ఎల్.సి తాటిపర్తి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా మంగళవారం రోజు జీవన్ రెడ్డి నివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమములో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ వడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో వెల్గటూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప సర్పంచ్ గుండా టి సందీప్ రెడ్డి, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కస్తూరి తిరుమలేష్, వెలగందుల సంతోష్,గుమ్ముల అజయ్,జూపాక ప్రవీణ్,ఎల్.సాయి,కస్తూరి హరి పటేల్ జీవన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులు, కారుణ్య నియామకాల వివరాల నివేదిక అందించాలి

### జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జనవరి 5, ప్రజాపాలన :జిల్లా స్థాయిలో వివిధ శాఖలలో పని చేస్తున్న వివిధ క్యాటగిరీలలో ఉద్యోగుల పదోన్నతులు, కారుణ్య నియామకాల వివరాలతో త్వరగా నివేదిక తయారు చేసి అందించాలని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వివిధ శాఖలలో అర్హత గల వారికి పదోన్నతులు కారుణ్య నియామకాల ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో జిల్లాలోని వివిధ శాఖలలో పని చేస్తున్న వివిధ క్యాటగిరీల ఉద్యోగులకు పదోన్నతులతో పాటు కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తున్న వారి పూర్తి వివరాలతో నివేదిక తయారు చేసి రెండు రోజుల్లో అందించాలని, ఈ నెల 31వ తేదీ లోగా ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, రాజన్వ మండల అధికారులు, నంబంధిత శాఖల తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 3ను తొలి మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

### వామపక్ష ప్రజా సంఘాల డిమాండ్







హైదరాబాద్, జనవరి 05, ప్రజాపాలన : చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 190 జయంతి నీ పురస్కరించుకొని ఈరోజు హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ బస్తీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 190 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అంబేద్కర్ సంఘం నాయకులు కుసుమా భోగరాజు సాధ నరసింహ సిఐటియు నాయకులు %ఝితీఅస్త్రుశ్రీఖ% శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న సతారా గ్రామం లో జన్మించారని తన చిన్నతనం తొమ్మిదవ యేటనే మాత్మ జ్యోతిరావు పూలే ను వివాహమాడి చదువు లేనటువంటి ఆమెకు జ్యోతిరావు పూలే చదువు చెప్పి మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దాడని కొనియాడారు ఆ తర్వాత కాలంలో సావిత్రిబాయి పూలే 1848 నుండి 18 97 వరకు స్వతహాగా పాఠశాలలు ఏర్పాటు చేసి ఎంతోమంది మహిళలకు ముఖ్యంగా శూద్ర స్త్రీ లకు చదువు చెప్పినటువంటి మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని తెలిపారు మనువాద సిద్ధాంతాన్ని ఆ రోజుల్లోనే వ్యతిరేకించి చీల్చి చెండాడారు అని తన భర్తతో కలిసి సత్యశోధక్ సమాజ్ స్థాపించి ఎంతోమంది అనాధ మహిళలకు ఆశ్రమాలు నిర్మించి వారికి విద్యాబుద్ధులు నేర్పించి వీరికే కాకుండా అగ్రవర్ణాల లో ఉన్నటువంటి మహిళలకు కూడా వారి భర్తలు చనిపోయినప్పుడు భార్యను చితిపై పెట్టి కాల్చి వేసే దురాచారాలను మూఢనమ్మకాలను చీల్చి చెండాడారు అని కొనియాడారు ప్లేగు వ్యాధి వచ్చినపుడు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేశారని ఎంతోమందిని బ్రతికించి తాను బలయ్యారని చెప్పారు కావున సంఘ సంస్కర్త జాతీయ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు త్యాగశీలి అయినటువంటి సావిత్రిబాయి పూలే ఆశయాలను నేటితరం మహిళా లోకం ముందుకు తీసుకెళ్లాలని ఆమె చేసిన సేవలను భవిష్యత్ తరాల వారికి చాటిచెప్పాలని పిలుపునిచ్చారు జనవరి 3 ను జాతీయ మొదటి మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కే స్మిత కె నాగమణి రంగనాయకమ్మ మహేష్ శంకరయ్య నరసింహ లోకేష్ రెడ్డి శ్రీ రాములు డాక్టర్ సుభాష్ సంగయ్య తదితరులు పాల్గొన్నారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జూలూరుపాడు .ప్రజా పాలన : జూలూరుపాడు మండలం ఎస్.సి కాలనీ చెందిన తంబల్ల చింటు ఆటో డ్రైవర్ ఇటీవల హఠాత్ మరణం చెందాడు. చింటూ ఆయన భార్య కృష్ణవేణి, నీ మరియు కుటుంబ సభ్యులను, మంగళవారం తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం(టి.వి.పి.ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండపునేని ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి,ఆ కుటుంబానికి కావాలిసిన నిత్యవసర వస్తువులు అందించారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ పి. వెంకటేశ్వర్లు, ఆటో సంఘాల నాయకులు వీరభద్రం, ఏం. నాగరాజు, టి.వి.పి.ఎస్ మండల అధ్యక్షుడు సున్నం కర్ణాకర్, హాఫీజ్, ఆదినారాయణ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

## తంబల చింటూ.. కుటుంబానికి చేయూతనిచ్చిన టి.వి.పి.ఎస్

## వణికిస్తున్న బర్డ్ ఫ్లూ..!

(మొదటి పేజీ తరువాయి)

హర్యానాలో పౌల్ట్రీ పక్షులు లక్షల సంఖ్యలో మృత్యువాతపడటంపై అక్కడి పశుసంవర్ధక శాఖ విచారణకు ఆదేశించింది. మధ్యప్రదేశ్‌లో చనిపోయిన కాకుల కళేబరాల్లో బర్డ్ ఫ్లూ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇండోర్, మంద్‌సౌర్, అగర్‌మాల్వా, ఖార్‌గోన్ జిల్లాలకు ఇప్పటికే ఈ బర్డ్‌ఫ్లూ పాకింది.

రాష్ట్ర విపత్తుగా ప్రకటించిన కేరళ

కేరళ అయితే ఈ బర్డ్ ఫ్లూను ఏకంగా రాష్ట్ర విపత్తుగా ప్రకటించింది. అంతేకాదు ఇది మరింత వ్యాపించకుండా 40 వేల పక్షులను చంపడానికి కూడా ఆ రాష్ట్రం ప్లాన్ చేస్తోంది. ఈ రాష్ట్రంలో ఇన్‌ఫ్లుయెంజా హెచ్1ఎన్8 వైరస్‌ను గుర్తించారు. ముఖ్యంగా కొట్టాయం, అలప్పుజ జిల్లాలను హైఅలర్ట్‌లో ఉంచారు. వైరస్ కనిపించిన చుట్టుపక్కల కిలోమీటర్ పరిధిలో వేలాది పక్షులను చంపడానికి అధికారులు ప్రణాళిక రచిస్తున్నారు. వందలాది బాతులు మృత్యువాత పడటం గుర్తించిన అక్కడి అధికారులు వాటి నమూనాలను భోపాల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ డిసీజెస్‌కు పంపించారు. ఇందులో ఐదు పక్షులు బర్డ్‌ఫ్లూ కారణంగా చనిపోయినట్లు తేలింది.

## వరల్డ్ ఎకనామిక్ ఫోరం నుంచి కేటీఆర్‌కు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

మరింతగా ముందుకు తీసుకెళ్లే అంశంతో పాటు ఆయా టెక్నాలజీల పరిమితులను అధిగమిస్తూ వృద్ధిని వేగవంతం చేయడం... ఈ రంగాల్లో ఏ విధంగా ఇన్నోవేషన్‌ను ముందుకు తీసుకువెళ్లాలి అనే విషయంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాజిక లబ్ధికోసం ఏవిధంగా ఉపయోగించాలనే విషయంలో కేటీఆర్ నాయకత్వంలో వినూత్నమైన కార్యక్రమాలు చేపడుతున్నారని వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆయనకు పంపిన లేఖలో ప్రశంసలు కురిపించింది. ఈ మేరకు ఆ ప్రత్యేక లేఖలో కేటీఆర్‌ను వరల్డ్ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు బోర్గ్ బ్రెండే ప్రశంసించారు. ఎఐ4ఏఐ: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ అగ్రికల్చరల్ ఇన్నోవేషన్, జీ–20 స్మార్ట్ సిటీస్ అలయన్స్ వంటి వరల్డ్ ఎకనామిక్ ఫోరం చేపట్టిన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం మద్దతు ఇచ్చినందుకు డబ్ల్యూఈఎఫ్ ధన్యవాదాలు తెలిపింది. భవిష్యత్తులో తెలంగాణ ప్రభుత్వంతో వరల్డ్ ఎకనామిక్ ఫోరం బంధాన్ని మరింత బలోపేతం చేసే దిశగా వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపింది. జపాన్‌లోని టోక్యోలో నిర్వహించనున్న గ్లోబల్ టెక్నాలజీ గవర్నెన్స్ సదస్సుకు మంత్రి కేటీఆర్ రావడం ద్వారా తెలంగాణకు ప్రపంచ వేదికపై ఎమర్జింగ్ టెక్నాలజీస్ రంగంలో మరిన్ని అవకాశాలను కల్పిస్తుందని ఫోరం మంత్రికి పంపిన లేఖలో తెలిపింది.

## ఇండియాకు అమెరికా వార్నింగ్

(మొదటి పేజీ తరువాయి)

రష్యా నుంచి ఇండియా ఎస్–400 రక్షణ వ్యవస్థను కొనుగోలు చేయడం అనేది.. కౌంటరింగ్ అమెరికాస్ అడ్వర్సరీస్ త్రూ సాంక్షన్స్ యాక్ట్ కింద ఇండియాపై అమెరికా ఆంక్షలకు కారణమవుతుందని సీఆర్ఎస్ స్పష్టం చేసింది. ఈ సీఆర్ఎస్ ఇచ్చింది అధికారిక నివేదిక కాకపోయినా.. దీని ఆధారంగా అమెరికా చట్ట సభల ప్రతినిధులు నిర్ణయాలు తీసుకునే వీలు కలుగుతుంది. ఇండియా, రష్యా 2018, అక్టోబర్‌లో 500 కోట్ల డాలర్ల విలువైన ఎస్–400 మిస్సైల్ రక్షణ వ్యవస్థ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఇందులో భాగంగా ఐదు మిస్సైల్ రక్షణ వ్యవస్థలను రష్యా.. ఇండియాకు అందించనున్నది. అమెరికా మొదటి నుంచీ హెచ్చరికలు జారీ చేస్తున్నా.. ఈ డీల్‌పై ముందుకే వెళ్లాలని ఇండియా నిర్ణయించింది. ఇప్పటికే రష్యాతో ఇదే డీల్ కుదుర్చుకున్న టర్కీపై అమెరికా ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే.

## పీసీసీ చీఫ్ ఎంపికపై మరో ట్విస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే జిల్లా నుంచి రాష్ట్రస్థాయి నేతల వరకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్ టీపీసీసీ చీఫ్ ఎవరైతే బాగుంటుందన్న అంశంపై అభిప్రాయాలు సేకరించారు. ఈ విషయంపై ఎంపీ రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని హస్తినకు పిలిచి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అయితే తాజాగా జానారెడ్డి సూచనతో పీసీసీ చీఫ్ ఎంపిక మరింత ఉత్కంఠగా మారింది. కాగా టీపీసీసీ రేసులో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరు అనూహ్యంగా ప్రచారంలోకి వచ్చింది. ఎంపీ రేవంత్‌రెడ్డే కాబోయే చీఫ్ అంటూ వార్తలు వచ్చినప్పటికీ.. రేవంత్‌ను ప్రచార కమిటీ చైర్మన్‌గా నియమించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే రేవంత్‌రెడ్డిని పీసీసీ చీఫ్‌గా పార్టీలోని మెజారిటీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, కొందరు సీనియర్లు అంగీకరించడం లేదని తెలుస్తోంది. అయితే ప్రజాకర్షణ, కార్యకర్తల మద్దతు రేవంత్‌కే ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మధ్యేమార్గంగా జీవన్‌రెడ్డిని పీసీసీ చీఫ్‌గా, రేవంత్‌ను ప్రచార కమిటీ చైర్మన్‌గా నియమించే యోచనలో అధిష్ఠానం ఉందన్న ప్రచారం జరుగుతోంది.

## కరోనా వ్యాక్సిన్‌పై.. కేంద్రం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

కోవిషీల్డ్, కోవ్యాక్సిన్‌లను నిల్వ చేసేందుకు 29,000 కోల్డ్ చైన్ పాయింట్స్‌ను భారత్‌లో సిద్ధం చేసినట్లు ఆరోగ్య కార్యదర్శి చెప్పుకొచ్చారు.

**వారం రోజుల్లో తెలంగాణకు కరోనా వ్యాక్సిన్:హెల్త్ డైరెక్టర్**

వారం రోజుల్లో తెలంగాణకు కరోనా వ్యాక్సిన్ వచ్చే అవకాశం ఉందని హెల్త్ డైరెక్టర్ డీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. 2.60 లక్షల మంది హెల్త్ కేర్ వర్కర్లకు తొలిదశ వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు చెప్పారు. 5 కోట్ల డోసులు భద్రపరిచేలా ఫ్రీజర్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణలో అందుబాటులో 850 కోల్డ్ చైన్ పాయింట్స్ ఉన్నాయన్నారు. అలాగే 5లక్షల మంది ఫ్రంట్‌లైన్ వర్కర్స్‌తో పాటు 75 లక్షల మంది ప్రజలకు తొలిదశ టీకా ఇవ్వనున్నట్లు తెలిపారు. వృద్ధులు, వ్యాధిగ్రస్తుల గుర్తింపుపై త్వరలో మార్గదర్శకాలు విడుదల చేయనున్నారని పేర్కొన్నారు. వ్యాక్సిన్ రియాక్షన్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు చెప్పారు. కరోనా స్ట్రెయిన్ ప్రభావం తెలంగాణలో లేదన్నారు.

## సావిత్రి బాయి పూలేకు ఘన నివాళి



మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లి మండలం, హైదర్‌నగర్ పాఠశాలల 2021 జనవరి 5వ తేదీన సావిత్రిబాయి పూలె 190వ జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలె చిత్రపటానికి స్థానికులు పెద్దలు పూలమాలలతో ఆవిష్కరించారు. తదుపరి ప్రధానోపాధ్యాయురాలు కె. స్మిత, ఉపాధ్యాయురాలు కె. నాగమణి, సి. రంగనాయకమ్మ లను ఘనంగా సత్కరించారు. ఈ క్యార్రకమంలో పెద్దలు శ్రీ సాద నర్సింహ, సాద మహేష్, శంకరయ్య ముదిరాజ్, టాంక్ నర్సింహ, మహేష్ గౌడ్, లోకేష్ రెడ్డి శ్రీరాములు సాద, డా॥ సుభాష్, స్థానిక నాయకులు బరిగెల శ్రీనివాస్ పాల్గొన్నారు. హైదర్‌నగర్ అంబేడ్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఆదర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కె.కె.ఆర్.ఎమ్. ట్రస్ట్ ఛైర్మన్ లయన్ డా॥ కుసుమ భోగరాజు ఈ కార్యక్రమంలో పాల్గొని సావిత్రిబాయి పూలె విశిష్టతను తెలియజేస్తూ ప్రసంగించారు.



## నిబంధనాలు పాటిస్తూ కోవిడ్-19 వ్యాక్సిన్ వెయ్యాలి:జిల్లా వైద్యాధికారి శ్రీధర్

జగిత్యాల, జనవరి 05 (ప్రజాపాలన): జగిత్యాలలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హల్ లో నిర్వహించిన కరోన కోవిడ్-19 నిర్మూలన వ్యాక్సిన్ అందుబాటులోకి రావడంతో నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా వ్యాక్సిన్ ఇవ్వాలని జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యాధికారులకు హెల్త్ సూపర్వైసర్లు పార్మాసిస్టులు అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్స్ ప్రవేట్ ఆసుపత్రి డాక్టర్లుకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కోవిడ్-19 వ్యాక్సినేషన్ డ్రై రన్ నిర్వహించే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని వివిధ రంగాల ప్రభుత్వ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డా. సమియేద్దీన్ డా. జైపాల్ రెడ్డి డా. శ్రీపతి భూమేష్ తులసి రమణ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి:అదనపు ఎస్పి వైవిఎస్ సుధీంద్ర



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన): ప్రతి గ్రామంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అదనపు ఎస్పీ వై.వి.ఎస్ సుధీంద్ర అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ మండలంలోని చిర్రకుంట గ్రామం లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పని తీరును ఏ ఎస్పి పరిశీలించి మాట్లాడారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. అంతకుముందు ఏ ఎస్పీని, డిఎస్పి ని, జెడ్ పి టి సి అరిగెల నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున్ లను, పలువురు గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ అచ్చే శ్వర్ రావు, సీఐ అశోక్, ఎస్ ఐ రాజశేఖర్, సింగిల్విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, సర్పంచ్ పార్వతి, ఎంపీటీసీ శంకర్, తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల జీవనోపాధి కొరకు పునరావాస పథకం

**జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జనవరి 5, ప్రజాపాలన :ప్రభుత్వ వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగులకు జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, సేవా వ్యాపారములు స్థాపించుకొని తద్వారా స్థిరమైన ఆదాయాన్ని పొంది, సాధారణ జీవనాన్ని గడపాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉపాధి, పునరావాస పథకం చేపట్టడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి రెచిఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో భాగంగా జిల్లాకు 23 యూనిట్ల ద్వారా 15 లక్షల 80 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇందు కొరకు ఈ నెల 6 నుండి 21వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, పూర్తి వివరాలకు %ంశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ ను సంప్రదించాలని, ఈ అవకాశాన్ని అర్హత, ఆసక్తి గల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నేడు జిల్లాకు రాష్ట్ర మంత్రి పర్యటన

**జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జనవరి 5, ప్రజాపాలన : రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, న్యాయ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ రెడ్డి బుధవారం జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.20 గం॥లకు జన్నారంలోని అటవీశాఖ అతిథి గృహంకు వస్తారని, 9 గం?లకు జన్నారం నుండి దండేపల్లి మండలం ముత్యంపేట గ్రామానికి వెళ్ళి 9.20 గం॥లకు రైతువేదికకు ఆవిష్కరిస్తారని, 10 గం?లకు అక్కడి నుండి లక్షెట్టిపేటకు చేరుకొని 10.10 గం॥లకు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పలు కార్యక్రమాలలో పాల్గొని గం॥లకు లక్షెట్టిపేట నుండి బయలుదేరి 11.30గం?లకు మంచిర్యాల కేంద్రంలోని విశ్వనాథ ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని 11.45 గం?లకు అక్కడి నుండి వ్యవసాయ మార్కెట్ యార్డుకు బయలుదేరుతారని మధ్యాహ్నం 1.45 గం॥లకు మంచిర్యాల నుండి బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి బయలుదేరి 2.10 గం॥లకు కన్నాల గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు వేదికను ఆవిష్కరిస్తారని, అనంతరం 2.50 గం? లకు అక్కడి నుండి బయలుదేరి 3 గం॥లకు బెల్లంపల్లి పట్టణంలోని నీటిపారుదల పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయాన్ని ఆవిష్కరిస్తారని, 3.30 గంలకు అక్కడి నుండి హైదరాబాద్ బయలుదేరుతారని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తగు ఏర్పాట్లతో పాటు ప్రగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

# ఉద్యోగుల పదోన్నతుల ప్రక్రియకు ప్రాధాన్యతనిచ్చి త్వరగా పూర్తి చేయాలి

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జనవరి 5, ప్రజాపాలన : జిల్లా స్థాయిలో ఉద్యోగుల పదోన్నతుల ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి త్వరిగా పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణా రావు జి.ఎ.డి. ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్. ఎ.ఎం. రిజ్వీ, సి.ఐ.జి./సి.యం. కార్యదర్శి శేషాద్రి, సీనియర్ కన్సల్టెంట్ శివశంకర్, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ కమీషనర్ రఘునందన్ రావు, యం.డి. టి.ఎస్. జి.టి. వెంకటేశ్వర్రావుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పదోన్నతులు, కారుణ్య నియామకాలు, రెవెన్యూ అంశాలు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, ఉపాధిహామీ పనులు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లా స్థాయిలోని వివిధ శాఖలలో పని చేస్తున్న వివిధ క్యాటగిరీలలో ఉద్యోగుల పదోన్నతులను ఈ నెల 31వ తేదీ లోగా పూర్తి చేయడంతో పాటు ఎలాంటి జాప్యం లేకుండా కారుణ్య నియామకాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ అంశంపై జిల్లా స్థాయిలో సమావేశం నిర్వహించి పదోన్నతుల ద్వారా నింపే ఉద్యోగ ఖాళీల వివరాలతో జాబితా తయారు చేయాలని, ప్రతి సోమవారం పదోన్నతులు, కారుణ్య నియామకాలపై సమావేశాలు నిర్వహించి ఈ నెల 24వ తేదీ లోగా పూర్తి చేయాలని తెలిపారు. మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం ద్వారా మూడు నెలల ముందుగానే నిర్దేశిత పనిదినాల లక్ష్యాన్ని సాధించినందుకు అధికారులను అభినందిస్తూ వచ్చే 3 నెలల కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. పల్లె ప్రగతి, రైతు వేదికల నిర్మాణం, పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు వైకుంఠధామాలు (శ్మశాన వాటికలు), సెగ్రిగేషన్ పెడ్లు, పంట కల్లాల నిర్మాణ పనులు ఇప్పటి వరకు ఆశించిన మేరకు ప్రగతి సాధించడం జరిగిందని, తెలంగాణకు హరితహారం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటుట, పరిరక్షణ, నర్సరీల ఏర్పాటు సక్రమంగా నిర్వహించాలని, ఉపాధిహామీ కూలీలకు ఉపాధి కల్పించేలా పనుల ప్రణాళిక తయారు చేయాలని కూలీల హాజరు శాతం పెరిగేలా సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు ఇస్తూ వైద్య, ఆరోగ్యశాఖ ద్వారా కొవిడ్-19 నియంత్రణ పై తగు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి మాట్లాడుతూ జిల్లాలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, రైతు వేదికలు, పంట కల్లాలు, వైకుంఠ ధామాల నిర్మాణాల పనులు వేగవంతంగా చేయడం జరుగుతుందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతులు, కారుణ్య నియామకాల ప్రక్రియను చేపట్టి నిర్ణీత సమయములోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు, పంచాయతీరాజ ఈ. ఈ. ప్రకాష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి సురేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామం లో ఎంపి వెంకటేష్ నేత కు ఘనస్వాగతం

**తల్లి కాళ్ళ కు మొక్కి ఆశిర్వాదం తీసుకున్న అనంతరం శ్రీరామాలయంలో పూజలు నిర్వహించారు**

**పుట్టిన ఊరును అన్ని విదాల అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ**







మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి06, ప్రజాపాలన :మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని తిమ్మాపూర్ స్వగ్రామం లో పెద్ద పెల్లి ఎంపి వెంకటేష్ నేతకు ఆ గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. పూలు చల్లి హారతులు పట్టి ఆహ్వానించారు. ఎంపిగా గెలిచి మొదటి సారిగా బార్య పిల్లలతో స్వగ్రామం లో అడుగు పెట్టిన ఆయన ముందుగా తల్లి కాళ్ళ కు ప్రణమిల్లి నిండు ఆశిర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆ గ్రామంలో ని శ్రీరామ ఆలయాన్ని , ఊరి పోచమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్న నాడు అఆలు దిద్దిన పాఠశాల కు వెల్లి మొక్క నాటారు. అదేవిధంగా అంగనవాడి కేంద్రం వద్ద మరో మొక్కను నాటి అక్కడే ఉన్న పకృతి వనం గార్డెన్ పరిశీలించారు.

డిల్లీలో ఎంపి ఐనా ఈ ఊరి బిడ్డనే మారుమూల గ్రామంలో పుట్టిన నన్ను డిల్లిలో ఎంపిగా అత్యంత ఉన్నత స్థానంలో నిలబెట్టిన నా పుట్టిన ఊరును మరువనని ,పుట్టిన ఊరి ఋణం తీర్చుకొనేందుకు అవకాశం రావడం అదృష్టం గా బావిస్తున్నానని ఎంపి పేర్కొన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జాడి గంగాధర్ అద్వర్యం లో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన సభలో గ్రామాస్తులను ఉద్దేశించి ప్రసంగించారు. పుట్టిన ఊరితో బాటు జన్నారం మండలాన్ని అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ ఎంపిటిసి తో పాటు స్థానిక నయకులు , చిన్న నాటి స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## సులబ్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

కొత్తగూడెం, జనవరి 05, ప్రజాపాలన :సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల .సులభ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు హెడ్ ఆఫీస్ ముందర ధర్నా జరిగింది. ఈ యొక్క ధర్నాలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఐఎఫ్టియు జాతీయ నాయకుడు టి. శ్రీనివాస్ మాట్లాడుతు సింగరేణి యాజమాన్యం. సులభ్ ఇంటర్నేషనల్ సంస్థ .కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని అ న్నా ర ం . స ు ల బ . కార్మికులకు%ఎఎజూట%.బ్యాక్ పెమేంట్ .బోనస్ .హాస్పిటల్ తదితర చట్ట భద్ద హాక్కులు కల్పించాలని డిమాండ్ చూశారు.చాలిచాలని వెతానాలు ఇస్తు.సులభ్ కార్మికుల శ్రమ దో చ ు క ు ం ట ు నా ర ని అ నా ర ు . కా ర్మి క ు ల క ు ల యాజమాన్యం.ప్రవెటు సంస్త కలిసి సులభ్ కార్మికుల పట్ల నిర్లలక్షంగా వ్యవహరిస్తునారి అనారు. ఇప్పటి కైన యాజమాన్యం స్తందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చూశారు.లెనిపక్షంలో అందోళనలు ఉద్రుతం చెస్తామని అనారు. దార్న అనంతరం %+వీ%.అనందారావు గారికి వినతి పత్రం ఇచ్చారు. ముందుగా బస్టాండ్ నుండి హెడా ఆఫీసు వరకు ర్యాలిగా వచ్చారు. ఈ పాల్గొన్నారు కార్యక్రమంలో ఐ ఎఫ్ టి ఎస్ సి డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు ఏ వెంకన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మానందం. యన్. సంజీవ్. యాకూబ్ శావాళి.జాపర్ .పి.సతీష్ .శ్రీనివాస్ .అశోక్ .మహిళా కార్మికులు.తదితరులు పాల్గొన్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

## సంపాదకీయం

**బుధవారం 06, జనవరి 2020**

# ఉద్యోగాల కల్పవల్లి కేసీఆర్ సర్కార్

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఆరున్నర సంవత్సరాలుగా మొత్తంగా 21 లక్షల 47 వేల 946 మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించింది. ప్రభుత్వ, ప్రభుత్వేతరరరంగాల్లో ఉపాధి కల్పన, ఉద్యోగాల భర్తీలో తెలంగాణ దేశంలోనే సాటిలేని మేటి రాష్ట్రంగా నిలిచింది. వాస్తవాలు ఇవైతే నిరుద్యోగ యువతకు కేసీఆర్ ఏమీ చేయలేదనడం ఏమి విజ్ఞత? తెలంగాణ ఉద్యమంలో నియామకాలకు సంబంధించి ఉద్యమనేతగా నినదించిన కల్వకుంట్ల చంద్రశేఖరరావు ముఖ్యమంత్రిగా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్న సంగతి జగద్విదితం. ఉద్యోగాలంటే కేవలం ప్రభుత్వశాఖల్లో నియమించే ఉద్యోగాలే అన్న అపోహ చాలామందికి ఉంటుంది. కానీ, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జరిగిన ప్రభుత్వ ఉద్యోగ నియామకాలే కాక, ప్రభుత్వరంగ సంస్థలైన ఆర్టీసీ, సింగరేణితో పాటు, విద్యుత్, పోలీసు, వైద్య ఆరోగ్య శాఖలు, విశ్వవిద్యాలయాలు, వివిధ కార్పొరేషన్లు, సొసైటీల్లో జరిగే నియామకాలు కూడా ఉద్యోగాల కిందకే వస్తాయని అర్థం చేసుకోవాలి. ఆ విధంగా కేవలం ప్రభుత్వశాఖలలోనే కాకుండా నిరుద్యోగులకు పరిశ్రమల్లో, ఐటీ తదితర ప్రభుత్వేతర రంగాల్లో ప్రత్యక్ష లేదా పరోక్ష రీతిలో ఏ విధమైన ఉపాధి కల్పించినా అవి కూడా ఉద్యోగ నియామకాల కిందకే వస్తాయనే విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలా దాదాపు 22 లక్షల మందికి ఉపాధి కల్పించడం జరిగింది. ఉపాధి కల్పన, ఉద్యోగాల భర్తీ విషయంలో వాస్తవాల కంటే, వక్రీకరణలే ప్రచారంలోకి వస్తున్నందున నిజాలను తెలియజేయాల్సిన అవసరం ఉన్నది. కేసీఆర్ ప్రభుత్వం మున్నెన్నడూ కనీ-వినీ ఎరుగని రీతిలో, కేవలం ఆరున్నర సంవత్సరాల్లోనే ప్రభుత్వ, ప్రభుత్వేతర, ప్రభుత్వరంగ సంస్థల్లో దాదాపు లక్షా ఏభైవేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇందులో 31,072 ఉద్యోగాలు టీఎస్‌పీఎస్సీ ద్వారా, 9,289 ఉద్యోగాలు విద్యుత్ శాఖలో, 13,625 ఉద్యోగాలు సింగరేణి సంస్థలో, 28,277 పోలీసుశాఖలో, 9,355 పంచాయతీ కార్యదర్శులు, 3,463 ఉద్యోగాలు గురుకుల పాఠశాలల్లో, యూనివర్సిటీలు, కార్పొరేషన్లు, సొసైటీల్లో 9600, వైద్య ఆరోగ్యశాఖలో 1,500 ఉద్యోగ నియామకాలతో సహా మరికొన్ని కూడా ఉన్నాయి. ఇవికాక ఐటీ రంగంలో, తెలంగాణ ప్రభుత్వ చొరవ, సానుకూల విధానాల వల్ల మరో 5 లక్షల 82 వేల మందికి పైగా ఉద్యోగాలు లభించాయి. ఇది కాకుండా తెలంగాణ ప్రభుత్వం టీఎస్ఐపాస్ పాలసీ రూపొందించి, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని సౌకర్యాలు, ప్రోత్సాహకాలు కల్పించడంతో రాష్ట్రంలో దాదాపు 14 వేలకు పైగా పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ఈ పరిశ్రమల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా 14 లక్షల 59 వేల మందికి పైగా ఉపాధి లభిస్తున్నది. ఇలా మొత్తంగా కలిపి చూస్తే 21 లక్షల 47 వేల మందికి పైగా నిరుద్యోగులకు ప్రభుత్వ, ప్రభుత్వేతరరరంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన తెలంగాణ దేశంలోనే సాటిలేని మేటి రాష్ట్రంగా నిలిచింది. బహుశా భారతదేశంలోనే ఇంత తక్కువకాలంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో గానీ, ఈపాటికే విధుల్లో వున్న ప్రభుత్వ- ప్రభుత్వరంగ ఉద్యోగుల విషయంలో గానీ కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన తరహాలో మరే రాష్ట్ర ప్రభుత్వమూ లబ్ధి చేకూర్చే చర్యలు చేపట్టలేదు. ఇది ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. వాస్తవంగా తెలంగాణలో నిరుద్యోగ సమస్య తీర్చేందుకు, ప్రభుత్వ శాఖలలో ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది. ఇందుకు ప్రత్యేకంగా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేసింది. అకడమిక్, పాలనారంగ నిష్ణాతుడైన ఆచార్య ఘంటా చక్రపాణిని ఈ కమిషన్‌కు తొలి ఛైర్మన్‌గానూ, తదుపరి డి కృష్ణారెడ్డిని తాత్కాలిక చైర్మన్‌గా నియమించారు. ఈ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2020 చివరినాటికి 36,665 ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ జారీ చేసింది. నియామక ప్రక్రియలో భాగంగా 31,072 ఉద్యోగాలను ఇప్పటికే భర్తీ చేసింది. మిగతా పోస్టుల భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో ఉంది. అలాగే, రాష్ట్రంలో 3,463 గురుకుల విద్యాలయాల పోస్టులను కూడా భర్తీ చేసింది. రాష్ట్రంలోని 391 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో పని చేస్తున్న స్పెషల్ ఆఫీసర్ల జీతాలను రూ.21,000 నుండి రూ.25,000 లకు, సీఆర్టీల వేతనాన్ని రూ.15 వేల నుంచి రూ.20 వేలకు పెంచింది. 840 మంది బోధన, 588 మంది బోధనేతర సిబ్బందిని నియమించడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కొత్తగా ఏర్పడిన జిల్లా కేంద్రాలను కలుపుకుని మొత్తం 33 జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసే అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లలో 377 ఉద్యోగాల నియామకాలకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. సింగరేణి బొగ్గు గనుల్లో పని చేస్తున్న కార్మికుల ఆధారిత కుటుంబసభ్యులకు 10,477 డిపెండెంట్ ఉద్యోగాలు, ఎక్స్టర్నల్ రిక్రూటీలు 3,148 వెరసి 13,625 ఉద్యోగాలు కల్పించారు. ఇవేగాక బోనస్‌లు, వార్షిక ఇంక్రిమెంట్లు ప్రకటిస్తూనే ఉన్నారు. ఉద్యోగ భద్రతలో భాగంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. గురుకుల పాఠశాలల్లో తొమ్మిదేళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న 758 మంది టీచర్లు, అడ్‌హాక్ పద్ధతిలో పని చేస్తున్న 18 మంది టీచర్ల సర్వీసులను క్రమబద్ధీకరించాలని, 2488 మంది భాషాపండిట్లను, 1047 పీఈటీలను స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించింది. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉద్యోగులకు కేసీఆర్ ప్రభుత్వం పీఆర్‌సిని ప్రకటించింది. మూలవేతనంలో 43 శాతం మేర పెంచి (ఫిట్‌మెంట్) ఇచ్చింది. సకల జనుల సమ్మెలాంటి అద్భుత పోరాటాలు చేసిన ఉద్యోగులకు ప్రత్యేక ఇంక్రిమెంట్ కూడా మంజూరు చేసింది. మరో విడత పీఆర్సీ ప్రకటించడానికి కూడా కసరత్తు జరుగుతున్నది. ఇందిరా క్రాంతిపథం (ఐకేపీ) ఉద్యోగులు, సిబ్బందికి ప్రభుత్వం వేతనాలను పెంచింది. సెర్ఫ్‌తో పాటు జాతీయ ఉపాధి హామీ చట్టం కింద పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి జీతాలు పెరిగాయి. సెర్ఫ్‌లో 4,174 మంది ఉద్యోగులుండగా, వారిలో 767 మందికి రూ.6,260 నుంచి రూ.12,000 మేరకు వేతనాలను పెంచారు. మిగతావారికి 30 శాతం అధికం చేశారు. అలాగే ఉపాధిచట్టంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.6,290 వేతనంగా ఉండగా, దాన్ని రూ.10,000 చేసింది ప్రభుత్వం. మిగతా వారికి 30 శాతం వర్తింపజేశారు. దీంతో మొత్తం 11,415 మందికి జీతాలు పెరిగాయి. ఇందులో 7,402 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు కాగా, 4,013 మంది(30 శాతం) ఎఫ్‌టిఇలు ఉన్నారు. విద్యుత్ శాఖలోని ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కమ్‌లలో పనిచేస్తున్న దాదాపు 23,667 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరి సర్వీసులను దశలవారీగా క్రమబద్ధీకరణ చేయడం జరిగింది. వీరికి ఉద్యోగ భద్రతతోపాటు మెరుగైన జీతభత్యాలు లభిస్తున్నాయి. రాష్ట్రంలోని విద్యుత్‌శాఖ ఉద్యోగులందరికీ 27.5 శాతం ఫిట్‌మెంట్ అలవెన్స్ మంజూరు చేసింది ప్రభుత్వం. విద్యుత్‌శాఖలోని జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కం ఉద్యోగులకు 30 శాతం ఫిట్‌మెంట్‌తో కూడిన వేతన సవరణ చేస్తూ ప్రభుత్వం 2 డిసెంబర్, 2014న నిర్ణయించింది. ఉమ్మడి రాష్ట్రంలో 16 వేల మంది హోంగార్డులకు రూ.9 వేలు మాత్రమే వేతనం ఉండేది. వీరి డిమాండ్లు విన్న సీఎం కేసీఆర్ తొలివిడతలో ఆ మొత్తాన్ని 9 వేల నుంచి 12 వేలకు పెంచారు. మలివిడతలో డిసెంబర్ 2017 నుంచి రూ.20 వేలకు పెంచారు. ప్రతి ఏటా వీరి వేతనాన్ని వెయ్యి రూపాయలు పెంచేలా చర్యలు తీసుకున్నారు. అంతేగాకుండా రాష్ట్రంలోని 30 విభాగాల ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు 100 శాతానికి పెంచారు. ఇక ఐటీ రంగంలో ప్రపంచ దేశాలతో పోటీపడుతున్న తెలంగాణ ప్రత్యేకంగా రూపొందించిన ఐటీ పాలసీ మూలంగా గడిచిన ఆరున్నర సంవత్సరాల్లో రూ.1,28,807 కోట్ల ఎగుమతులను సాధించింది. రాష్ట్రంలోని ఐటీ సంస్థలలో 5,82,126 మంది ఉద్యోగాలు పొందారు. వీటన్నింటికీ అదనంగా ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో అమలవుతున్న టీఎస్ఐపాస్ సింగిల్ విండో పారిశ్రామిక విధానం ద్వారా లైసెన్సులు పొందిన 14,338 పరిశ్రమల్లో దాదాపు 14,59,639 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు. ఈ పరిశ్రమల ద్వారా రూ.2,07,595 కోట్ల విలువ చేసే పెట్టుబడులు వచ్చాయి. వీటితో ప్రత్యక్షంగానే కాక, పరోక్షంగా కూడా లక్షలాదిమందికి ఉపాధి దొరికింది. ఇవన్నీ కూడా ఉద్యోగ, ఉపాధి కల్పన కిందకే వస్తాయి కదా! అన్నిరంగాల్లో కలిపి వీటన్నింటినీ లెక్కించి చూస్తే మొత్తంగా 21 లక్షల 47 వేల 946 మంది నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గడచిన ఆరున్నర సంవత్సరాలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినట్లయింది. వాస్తవాలు ఇలా ఉంటే, నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేదంటూ ఇప్పటికీ కొందరు వక్రీకరించడాన్ని వారి విజ్ఞతకే వదిలేయాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా, నూతన సంవత్సర కానుకగా రాష్ట్రంలోని అన్నిరకాల ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ విరమణ వయసును పెంచాలని, అన్నిశాఖల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ప్రభుత్వ ఉద్యోగులు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉద్యోగులు, వర్క్ చార్జ్‌డ్ ఉద్యోగులు, దినసరి వేతన ఉద్యోగులు, ఫుల్‌టైమ్ కాంటింజెంట్ ఉద్యోగులు, పార్ట్ టైమ్ కాంటింజెంట్ ఉద్యోగులు, హోంగార్డులు, అంగన్‌వాడీ వర్కర్లు, కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ఆశ వర్కర్లు, విద్యా వలంటీర్లు, సెర్ఫ్ ఉద్యోగులు, గౌరవవేతనాలు అందుకుంటున్న వారు, పెన్షనర్లు ఇలా అందరికీ ప్రయోజనం కలిగేలా వేతనాలు పెంచుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అన్నిరకాల ఉద్యోగులు కలిపి తెలంగాణలో 9,36,976 మంది ఉంటారని, అందరికీ వేతనాల పెంపు వర్తిస్తుందని ఆయన వెల్లడించారు.

## చేనేత సృజనాత్మక కళాకారులు


అట్టపెట్టెలో పట్టేటి ..అందమైన
చీరలనేకం నేసే చేనేత కార్మికులు
అందమైన పట్టు చీరల సృష్టి కర్తలు
అందచందాల పట్టు వస్త్రాల అల్లికలు
ఆడపడచులు మెచ్చే పట్టు వస్త్రాలు
పట్టు చీరల అంద చందాలు
మగువల మనస్సు దోచే చేనేత చీరలు
తమ చెమటలు చిందించేరు
తమ రక్తం మగ్గాల పై దారపోసేరు
తమ కర్తవ్యాన్ని నేరవేర్చేరు
అందమైన వస్త్రాలను మనకందించేరు
ఆరు గజముల చీరను
అందముగా తీర్చిదిద్దీ
కనువిందు చేసే రంగుల నద్దీ
మగువల మనస్సును దోచేలా చేసి
అందముగా అంగడిలో అమ్మి
ఆ పూట కాపూట ఆకలి తీర్చుటకై
పడేరు చేనేత కార్మికులు కష్టాలు
ఎంత కష్టపడిన వచ్చును నష్టాలు
అయినా తప్పదు కదా బతుకు పోరు బాటలు



యం. తారాసింగ్
జిల్లా: నాగర్ కర్నూల్

# మోదీ వజ్ర సంకల్పం

కరోనా మహమ్మారి విరుచుకుపడి ఏడాది పూర్తి కాకముందే మన ఫార్మాస్యూటికల్ కంపెనీలు వాక్సిన్‌తో సిద్ధం కావడం, ఆత్మనిర్భర్ పేరిట అనేక పథకాలు, ప్యాకేజీలతో దేశం ఆర్థిక ఆరోగ్యాన్ని కాపాడడం అభివృద్ధికీ, శాస్త్రీయ దృక్పథానికీ మోదీ ఇచ్చిన ప్రాధాన్యానికి నిదర్శనం. ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని దేశ ఆర్థిక, సామాజిక పునర్నిర్మాణాన్ని అనుకున్న సమయంలో అనుకున్న విధంగా అమలు చేయడమే మోదీ సంకల్పం. కొత్త సంవత్సరంలో ద్విగుణీకృత ఉత్సాహంతో ఈ సంకల్పాన్ని ఆయన నెరవేరుస్తారనడంలో సందేహమేమీ లేదు. కొత్తసంవత్సరం ప్రవేశిస్తుండగానే భారత ప్రజలకు శుభవార్త అందింది. గత కొన్ని నెలలుగా నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకున్న క్రియాశీలక చర్యల మూలంగా కరోనా మహమ్మారిని అంతం చేసే వాక్సిన్ త్వరలో అందుబాటులోకి రానున్నది. ఈ వాక్సిన్ తయారీకి భారత శాస్త్రవేత్తలను, ఫార్మా కంపెనీలను ప్రోత్సహించడం దగ్గరనుంచి స్వయంగా పర్యవేక్షించడం వరకూ మోదీ అడుగడుగునా ఆసక్తి చూపారు. వాక్సిన్ పంపిణీకి సంబంధించి ఒక పకడ్బందీ ప్రణాళికను రూపొందించేలా చేశారు. వాక్సిన్ తయారీపై త్వరిత గతిన చర్యలు తీసుకునేందుకు గత ఏప్రిల్‌లోనే ప్రధానమంత్రి ఒక ఉన్నత స్థాయి బృందాన్ని ఏర్పాటు చేశారంటేనే ఆయన ఎంత దూరదృష్టితో చర్యలు తీసుకున్నారో మనకు అర్థమవుతుంది. ఈ టాస్క్‌ఫోర్స్‌కు చైర్మన్లుగా శాస్త్ర సాంకేతిక సలహాదారు కె. విజయరాఘవన్, నీతి ఆయోగ్ సభ్యుడు వికె పాల్‌లతో పాటు వైద్య పరిశోధనా మండలి, బయోటెక్నాలజీ, ఆయుష్ మంత్రిత్వ శాఖ, డీఆర్‌డీఓ, డ్రగ్ కంట్రోలర్ జనరల్, ఆరోగ్య సర్వీసుల డైరెక్టర్ జనరల్ ప్రతినిధులను సభ్యులుగా నియమించిన మోదీ అనేక సార్లు వారితో సమావేశమై వాక్సిన్ పురోగతిని సమీక్షించారు. వాక్సిన్ తయారీ విషయంలో అంతర్జాతీయంగా జరుగుతున్న ప్రయత్నాలతో భారత ప్రయత్నాలను సమన్వయపరిచే కీలక బాధ్యతను బయోటెక్నాలజీ విభాగానికి అప్పగించారు. కరోనాను అరికట్టే విషయంలో రాష్ట్రాలకు ఎప్పటికప్పుడూ మార్గ నిర్దేశకత్వం అందించిన మోదీ వాక్సిన్ విషయంలో కూడా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు తగిన సూచనలను ఇచ్చారు. మోదీ సర్కార్ తీసుకున్న పకడ్బందీ చర్యల మూలంగా కరోనా మహమ్మారికి మన దేశంలో అతి తక్కువ శాతం మంది మృత్యువాత పడ్డారు. ఇవాళ 135 కోట్లకు పైగా ఉన్న భారతదేశ జనాభాకు దశలవారీగా వాక్సిన్ ఇచ్చేందుకు ప్రపంచంలోనే అతి పెద్దదైన ఒక బృహత్తర కార్యక్రమం సిద్ధంగా ఉన్నదంటే అందుకు పూర్తి ఘనత నరేంద్రమోదీ నాయకత్వానికే దక్కుతుందనడంలో సందేహం లేదు. అనేక దేశాల్లో ఇంకా లాక్‌డౌన్‌లూ, రాత్రి కర్ఫ్యూలు కొనసాగుతుండగా భారత్‌లో ఇన్ని కోట్ల మందికి ఏ విధంగా టీకాలను అందజేస్తారా అన్న విషయాన్ని మొత్తం ప్రపంచమంతా ఉత్కంఠతో ఎదురుచూస్తోంది. మోదీ ప్రకటించిన ఆత్మనిర్భర్ కార్యక్రమం ఇవాళ వాక్సిన్ తయారీ, పంపిణీ రూపంలో పూర్తిగా సాకారమై మన కళ్ల ముందు సాక్షాత్కరించబోతున్నది. ఇది ఎక్కడో విదేశాలనుంచి దిగుమతి చేసుకున్న వాక్సిన్ కాదు. మన దేశంలో మన శాస్త్రవేత్తలు మన కంపెనీల్లో తయారు చేసిన వాక్సిన్. ఏమైతేనేం, మరి కొద్ది రోజుల్లో భారత ప్రజలు కరోనా మహమ్మారి నుంచి పూర్తిగా విముక్తులై, కొత్త సంవత్సరంలో తమ ఆకాంక్షలను యథా ప్రకారం నెరవేర్చుకునేందుకు సంసిద్ధమవుతున్నారు. మోదీ ప్రభుత్వం అనేక దశలుగా ప్రకటించిన ఆత్మనిర్భర్, గరీబ్ కల్యాణ్ ప్యాకేజీలతో ఇప్పటికే ఆర్థిక వ్యవస్థ ఊపందుకుంది. వాక్సిన్ పంపిణీ తర్వాత జన జీవనం మరింత సాధారణమై ఆర్థిక సామాజిక కార్యక్రమాలు యథావిధిగా జరుగుతాయనడంలో సందేహం లేదు. గత ఏడాది కాలాన్ని పీడకలగా భావించి భారత ప్రజలు మోదీ సారథ్యంలో మరిన్ని విజయాలను సాధిస్తూ మరిన్ని సవాళ్లను ఎదుర్కొంటూ అగ్రరాజ్యాల్లో ఒకటిగా మన దేశాన్ని మారుస్తారనడం కూడా అతిశయోక్తి కాదు. విచిత్రమేమంటే ఈ పరిణామాన్ని మన దేశంలో ప్రతిపక్షాలు సహించలేకపోతున్నాయి. కరోనా వాక్సిన్‌పై రకరకాల దుష్ప్రచారాలకు లంకించుకుని ప్రజల్లో అశాంతిని రేకెత్తించే ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రపంచమంతా భారత శాస్త్రవేత్తలను కొనియాడుతుంటే, వాక్సిన్‌కు తొందరపడి అనుమతులు ఇచ్చారని, ఇది ప్రమాదకరమని కాంగ్రెస్ వ్యాఖ్యానించడం దారుణం. ఇప్పటికే మైనారిటీలను, రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని ప్రయత్నించిన ప్రతిపక్షాలు తమ రాజకీయ ప్రయోజనాలకోసం భారతీయ శాస్త్రవేత్తలను అవమానిస్తూ, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడాలనుకుంటున్నాయి. ఈ దేశ ప్రజలు భారతీయ జనతాపార్టీకి కేవలం భావోద్వేగాల ఆధారంగానే ఓటు వేస్తారని, మత అంశాలపైనే ప్రచారం చేసి బిజెపి రాజకీయ ప్రయోజనం పొందుతుందని ప్రతిపక్షాలు చేసే ప్రచారంలో ఎలాంటి అర్థం లేదు. భారతీయ జనతాపార్టీకి భారతీయత అనేది ప్రధాన సిద్ధాంతం అయినప్పటికీ దేశ ఆర్థికాభివృద్ధికీ, ఈ సైద్ధాంతిక దృక్పథానికీ ఎలాంటి వైరుధ్యం లేదు. కరోనా మహమ్మారి మన దేశంలో ప్రవేశించి ఏడాది పూర్తి కాకముందే మన కంపెనీలు వాక్సిన్‌తో సిద్ధం కావడం, ఆత్మనిర్భర్ పేరిట అనేక పథకాలు. ప్యాకేజీలతో దేశం ఆర్థికంగా క్రుంగిపోకుండా కాపాడడం అభివృద్ధికీ, శాస్త్రీయ దృక్పథానికి మోదీ ఇచ్చిన ప్రాధాన్యానికి నిదర్శనం. అందుకే గడచిన కొద్దినెలల్లో ఆయన ఈ దేశంలో మౌలిక సదుపాయాల రంగాన్ని బలోపేతం చేసేందుకు ఎన్నో కీలక చర్యలు తీసుకున్నారు. ఒక్క పశుపోషణ రంగంలోనే 2021 జూన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.15వేల కోట్లు కేటాయించారు. జూలైలో మధ్యప్రదేశ్‌లోని రేవాలో ఆసియాలోనే అతి పెద్ద సౌర విద్యుత్ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. రైతు సంఘాలకు ఆర్థిక సహాయం చేయడం కోసం ఆగస్టులో వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధికి రూ.లక్ష కోట్లు కేటాయించారు. సెప్టెంబర్‌లో బిహార్‌లో 14వేల కోట్ల




మేరకు జాతీయ రహదారి ప్రాజెక్టులు, పెట్రోలియం ప్రాజెక్టులకు అంకురార్పణ చేయడమే కాక చరిత్రాత్మకమైన కోసీ మహాసేతును ప్రారంభించారు. సెప్టెంబర్‌లోనే ఆయన దేశంలోని వేలాది మత్స్యకారులకు ప్రయోజనం చేకూర్చే జాతీయ మత్స్యసంపద యోజనను రూ.20వేల కోట్ల పెట్టుబడితో ప్రారంభించారు. అక్టోబర్‌లో సముద్రమట్టానికి పదివేల అడుగుల ఎత్తులో ఉన్న ప్రపంచంలోనే అతి పొడవైన హైవే సొరంగం అటల్ టన్నెల్‌ను మనాలీలో ఆయన జాతికి అంకితం చేశారు. ఇదే నెలలో స్వమిత్వ పథకం ప్రారంభించి దేశంలో ప్రజలందరికీ ఆస్తి కార్డులను పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మోదీ నవంబర్‌లో ఢిల్లీలో పార్లమెంట్ సభ్యులకు నూతన నివాస బంగళాలను ప్రారంభించారు. డిసెంబర్‌లో పార్లమెంట్ నూతన భవనంతో పాటు దేశ రాజధానికి గర్వకారణంగా నిలిచే సెంట్రల్ విస్టా ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన మోదీ న్యూభావపూర్- న్యూ ఖుర్జా సెక్షన్‌లో వినూత్న రవాణా కారిడార్‌ను ప్రారంభించారు. డిసెంబర్‌లోనే ఆరు రాష్ట్రాల్లో అధునాతనమైన టెక్నాలజీతో కూడిన లైట్‌హౌజ్ ప్రాజెక్టులను, సంబల్‌పూర్‌లో ఐఐటి, రాజ్‌కోట్‌లో ఎయిమ్స్‌ను ప్రారంభించారు. కరోనా మహమ్మారి మనను పీడిస్తున్న దుర్భర సమయంలో కూడా మోదీ కార్యక్రమాల్ని పరిశీలిస్తే వివిధ రంగాల్లో కొన్ని లక్షల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన తలపెట్టారని అర్థమవుతుంది. 2020లోనే దేశ ప్రజల మనోభావాలకు ప్రతీకగా నిలిచిన రామమందిర నిర్మాణానికి అయోధ్యలో శంకుస్థాపన చేసిన మోదీ ఇదే ఏడాది దేశ ఆర్థికవ్యవస్థ రూపురేఖల్ని మార్చే కార్మిక వ్యవసాయ సంస్కరణలను చేపట్టారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజల శ్రేయస్సును, దేశ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని దేశ ఆర్థిక, సామాజిక పునర్నిర్మాణాన్ని అనుకున్న సమయంలో అనుకున్న విధంగా అమలు చేయడమే మోదీ సంకల్పం. కొత్త సంవత్సరంలో ద్విగుణీకృత ఉత్సాహంతో ఈ సంకల్పాన్ని ఆయన నెరవేరుస్తారనడంలో ఏ మాత్రం సందేహం లేదు

# కోవిడ్ వ్యాక్సిన్ డ్రై రన్ కు అన్ని ఏర్పాట్లు:మండల అభివృద్ధి అధికారి సంజీవరావు

వెల్గటూర్, జనవరి 05 (ప్రజాపాలన) : వెల్గటూర్ మండలం ముందస్తుగా కోవిడ్ 2019 టీకా వ్యాక్సిన్ డ్రైరన్ పకడ్బందీగా నిర్వహించాలని మండల్ టాస్క్ ఫోర్స్ అధికారి సంజీవరావు అన్నారు. మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంజీవ రావు అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ కోవిడ్ టీకా వ్యాక్సిన్ వివిధ శాఖలలో పనిచేస్తున్న 720 అత్యవసర సిబ్బందికి టీకా వేసుకోవాల్సి ఉంటుందని ఆయన అన్నారు. మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ని సిబ్బందికి అదేవిధంగా మండల తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి అంగన్వాడీ సిబ్బంది కి ప్రభుత్వ వైద్య సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులకు ముందుగా కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవాలి అని ప్రభుత్వం నిర్దేశించింది ఆయన అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు వచిన తర్వాతఅధికారులు కోవిడ్, వ్యాక్సిన్ వేసుకోవాల్సి ఉంటుందని అని అన్నారు. వ్యాక్సిన్ డ్రై రన్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని మండల్ టాస్క్ ఫోర్స్ అధికారులకు సూచించారు. అత్యవసర శాఖల అధికారులు సిబ్బందికి తగిన సూచనలు చేయాలని పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సబ్ రిజిస్టర్ ఎం. రాజేందర్, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రమేష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్, సి. ఎచ్.ఓ జగన్నాథం, హెచ్ ఎస్ గంగ లత, విద్యుత్ శాఖ, విద్యాశాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





## జిల్లా పంచాయతీ కార్యదర్శుల క్యాలెండర్ ఆవిష్కరణ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 05 ( ప్రజాపాలన ) : జిల్లా అధికారుల ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ చంద్రయ్య సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ కార్యదర్శుల 2021 సంవత్సర నూతన క్యాలెండరును పంచాయతీ అధికారిణి రిజ్వాన, డివిజనల్ పంచాయతీ అధికారిణి అనిత, వికారాబాద్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు ఆర్.నర్సిములు, ప్రధాన కార్యదర్శి వి.రామక్రిష్ణ, గౌరవ అధ్యక్షుడు సురేష్, ప్రచార కార్యదర్శి ప్రసన్న కుమార్, ఈసి మెంబర్లు రాములు, కిషన్, నిరంజన్ రెడ్డి, రాంరెడ్డి, కిషన్ రెడ్డి, క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా అధికారుల ఆదేశాలను తుచ తప్పకుండా పాటిస్తూ తమ విధులను సక్రమంగా నిర్వహిచాలని కోరారు. నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. పారిశుద్ధ్యం, నెలవారి సమావేశాలు, గ్రామ సభలు, హరితహారం, నర్సరీలు, వైకుంఠధామం, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పనులు కూడా సకాలంలో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సంవత్సరం పారిశుధ్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్ది రాష్ట్రంలో జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలని ఆదేశించారు.



## బోర్నపల్లి గోదావరి బ్రిడ్జిని ప్రారంభించిన మంత్రి కోప్పుల ఈశ్వర్

జగిత్యాల, జనవరి 05 (ప్రజాపాలన):రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామంలో 70 కోట్లతో గోదావరి నదిపై నిర్మించిన బ్రిడ్జ్ ని సంక్షేమ శాఖ మంత్రి కోప్పుల ఈశ్వర్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజల సౌకర్యానికి దూరాన్ని తగ్గించడానికి ప్రభుత్వం అధిక నిధులను మంజూరు చేసి బ్రిడ్జిని పూర్తి చేయడం జరిగిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బోర్నపల్లి కడెం గ్రామాలకు కలుపుతూ బస్ సర్వీసులను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు కలెక్టర్ రవి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆర్డీవో మాధురి ఎంపీపీ లావుడ్యా సంధ్య రాణి జడ్పీటిసి అశ్విని జాదవ్ వైస్ ఎంపీపీ మహేశ్వర రావు సర్పంచ్ పాదం లత మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు వైస్ చైర్మన్ గంద్ర రమాదేవి మాజీ మంత్రి రాజేశం గౌడ్ చంద్రశేఖర్ గౌడ్ కొల శ్రీనివాస్ శ్యామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తు నూర్ లో పల్లె పకృతి వనం అందాలు:సర్పంచ్ అనుమాల తిరుపతి



వెల్గటూర్, జనవరి 05 (ప్రజాపాలన): వెల్గటూర్ మండలం ము త్తూనూర్ గ్రామంలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటుపై గ్రామ సర్పంచ్ అనుమల తిరుపతి ప్రత్యేక దృష్టితో మంచి అందాలు సంతరించుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం పల్లె ప్రగతి లో భాగంగా ప్రతి గ్రామంలో పల్లె పకృతి వనం ఏర్పాటు చేయాలని సంకల్పించింన సంగతి విధితమే ఇందులో భాగంగా వివిధ నర్సరీల నుండి ప్రత్యేకంగా ఖరీదు చేసి తీసుకువచ్చిన పూల మొక్కలు నాటి అందాలను మరింత పెంచారు. ఈ పార్కు గుట్టకు సమీపంలో ఉండడం వలన మరింత అందం సమకూర్చినట్లు సర్పంచ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల అభివృద్ధి అధికారి సంజీవరావు సూచనలతో గ్రామ కార్యదర్శి సందన వేణీ అజిత్ కుమార్ యాదవ్ పర్యవేక్షణలో పల్లె పకృతి వనం మంచి అందాగా ఉ ండే అందుకు దాదాపు 40 వేల పైచిలుకు రూపాయలతో 24 రకాల మొక్కలను తీసుకుని పార్క్ లో నాటిన ట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా పండ్ల మొక్కలు సీతాఫలం, రామ ఫలం, జామ, మామిడి, నిమ్మ నిమ్మ లో మూడు రకాలు మోసంబి, డబుల్ నిమ్మ, పులుసు నిమ్మ,, అదేవిధంగా పూల మొక్కలు మందారాలు, గులాబి, గన్నేరు నూరు వారాలు, పెద్ద చెట్లు వేప, చైనా బాదం, తదితర రకాలు పార్కులో ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రభుత్వ, అధికారులు,పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు ఆలోచనలతో మరింత అందంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు



బీరుపూర్, జనవరి 05 (ప్రజాపాలన): బీరుపూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీర్పూర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేషి కేక్ కట్ చేసి స్వీట్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పాత పద్మ రమేష్ ఎంపీపీ మసర్తి రమేష్ వైస్ ఎంపీపీ బలుమురి లక్ష్మన్ రావు ఎంపీటీసీలు ఆడెపు మల్లీశ్వరి తిరుపతి రంగు లక్ష్మన్ కెడిసిసి చైర్మన్ పొలసాని నవీన్ రావు కాంగ్రెస్ ప్రచార కమిటీ అధ్యక్షుడు గుడిసె జితేందర్ యాదవ్ చేరుపురు శుభాష్ బాలసాని మొండయ్య కాసారపు అఖిల్ మల్లారెడ్డి బదినపల్లి శంకర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ప్రెస్ క్లబ్ సభ్యులు

### పాత్రికేయుల సమస్యలు పరిష్కారం కావలని పూజలు



జగిత్యాల, జనవరి 05 (ప్రజాపాలన): జగిత్యాల పాత్రికేయులు కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని జగిత్యాల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం కొండగట్టు ఆంజనేయ స్వామిని వేడుకున్నామని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి తెలిపారు. మంగళవారం రోజున జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యులు కొండగట్టు అంజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు సభ్యులకు శాలువతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి పాత్రికేయునికి ఇళ్లస్థలాలు అక్రిడిటేషన్లు రావాలని అంజన్న స్వామిని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దుగ్యాల గోపికృష్ణ రావు ముఖ్య సలహాదారు ధ్యావర సంజీవరాజు సంయుక్త కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్ కోరుకమిటీ సభ్యులు తోట హన్మంతు పటేల్ పాల్గొన్నారు.

## దళితులను గ్రామబహిష్కరణకు గురిచేసిన నిందుతులను వెంటనే అరెస్టు చేయాలి

### వీడిసిని రద్దు చేయాలి - దళిత బహుజన సంఘల నాయకుల డిమాండ్





మల్లాపూర్: జనవరి 05 (ప్రజాపాలన) మల్లాపూర్ మండలం సంగెం శ్రీరాంపూర్ గ్రామంలో 24 దళిత కుటుంబాలను వెలివేసిన ఘటనలో వీడిసిని రద్దు చేయాలని దళిత సంఘాలు చలో సంగెం శ్రీరాంపూర్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో దళిత కుల సంఘాల వారు పాల్గొన్నారు. ఈ కార్యమానికి ముఖ్య అతిధులుగా సీవీఐ నారాయణ, అద్దంకి దయాకర్, సమత సైనిక్ దళ్ నాయకుడు రేంజర్ల రాజేష్,బత్తుల నరేష్,బా. నా.స అధ్యక్షుడు బైరి నరేష్,తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ విడిసి వ్యవస్థ వలన అణగారిన వర్గాల వారిని అణిచివేతకు గురిచేస్తున్నాయని,ఈ వ్యవస్థ రాజ్యాంగ వ్యతిరేకమని ఈ కమిటీలను వెంటనే రద్దు చేసేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని అలాగే దళిత బహిష్కరణ లో నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎర్ర రమేష్,బొల్లం రఘు, తదితరులు పాల్గొన్నారు.

## వేసంగి సాగుపంటకు నీటిని విడుదల చేయాలి:ఎంపీటీసీ మల్లీశ్వరి



బీరుపూర్, జనవరి 05 (ప్రజాపాలన): బీరుపూర్ మండలంలోని రోళ్లవాగు కెనాల్ నుండి నీటిని వెంటనే విడుదల చేయాలని తుంగూర్ ఎంపీటీసీ ఆడెపు మల్లీశ్వరి ఎస్ఆర్ఎస్పి అధికారులను కోరారు. యాసంగి పంటకు రైతులు వరినార్లు వేసుకోవడానికి డిసెంబర్ 10వ తేదీ వరకు అనుకూలంగా ఉంటుందని వ్యవసాయ అధికారులు ప్రకటన చేసినప్పటికీ రోళ్లవాగు నుండి ఇంతవరకు నీటి చుక్కకూడ వదలకపోవడంతో తుంగూర్ గ్రామ రైతులు ఎంపీటీసీ దగ్గర మొర పెట్టుకొని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఎస్ఆర్ఎస్పీ అధికారులు నీటిని విడుదల చెయ్యాలని ఎంపీటీసీ మల్లీశ్వరి గ్రామ ప్రజల తరుపున కోరుతున్నారు.

## దుబ్బరాజన్న ఆలయంలో ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు



సారంగాపూర్, జనవరి 05 (ప్రజాపాలన): సారంగాపూర్ మండలం పెంబట్ల కొనాపూర్ శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండ్ర రామచందర్ రెడ్డి సర్పంచులు బొడ్డుపల్లి రాజన్న ఆకుల జమునరాజరెడ్డి ఎంపీటీసీ మలేపు విమల సుధాకర్ మానాల లక్ష్మీప్రసన్నమాల వెంకటరమణ మోతుకూరి ప్రసాద్ రామడుగు రవి తోడేటి శ్రీనివాస్ బాధినేని లక్ష్మీనారాయణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన లక్ష్యం

### ధారూర్ లో 2 కోట్ల 50 లక్షలతో రోడ్డు పనులకు శంకుస్థాపన

### కోటపల్లి మండంలోని రాంపూర్, బార్వాద్ గ్రామాలలో రైతు వేదికలను ప్రారంభించిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 05 ( ప్రజాపాలన ) : వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తున్నామని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా పరిధిలోని ధారూర్ మండలంలో పిఎంజిఎస్ వై ( ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం) కింద 2 కోట్ల 50 లక్షల నిధులతో ధారూర్ నుండి పీలారం వరకు రోడ్డు నిర్మాణం, కోటపల్లి మండలంలోని రాంపూర్, బార్వాద్ గ్రామాలలో రైతు వేదికలను ప్రారంభించారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలలో జడ్పీ చైర్ పర్సన్ సునీత రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, వైస్ ఛైర్మన్ విజయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ మోతిలాల్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ..చిట్ట చివరి రైతుకు రైతు బంధు అందేలా కృషి చేస్తున్నామని వివరించారు. వికారాబాద్ జిల్లాలో 300 కోట్ల రూపాయల రైతు బంధు, 2 లక్షల 10 వేల మంది రైతుల ఖాతాల్లో జమ చేశామని గుర్తు చేశారు. 15 వేల కోట్లు ప్రతి సంవత్సరం రైతు బంధు కింద ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందనే నమ్మకంతో సిఎం కేసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. రైతు పక్ష పాతిగా దేశంలో ఎక్కడా లేనివిధంగా పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రణాళిక బద్ధమైన అభివృద్ధితో నేడు గ్రామాల్లో నూతన రూపురేఖలు సంతరించుకున్నాయని తెలిపారు. స్వచ్ఛ గ్రామాలుగా అభివృద్ధికి బాటలు వేస్తూ ప్రతి గ్రామంలోపార్క్ లు, డంపింగ్ యార్డ్, ట్రాక్టర్ లు,వైకుంఠధామాల నిర్మాణం జరిగిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి లక్షకు పైగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందన్నారు. తాజాగా 50 వేల ఉద్యోగాలు ఇవ్వటానికి సిద్ధం అయ్యిందని అన్నారు. అర్హత ఉన్న వారందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఉన్నందున ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు.

రైతుల ప్రగతి కోసమే రైతు వేదిక :

వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ.. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా రైతు వేదికల నిర్మాణాలు చేపట్టిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే అన్నారు. అన్నదాతలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, రైతేరాజు కావాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ రైతు వేదికలను ప్రవేశపెట్టారు. సాగు చేసే పంటలు, సస్యరక్షణ పద్ధతులు తగు విషయాలపై రైతుల ఆలోచనలు, అధికారుల సూచనలను చర్చించేందుకు రైతు వేదిక నిర్మాణం ఎంతో దోహదపడుతాయని అన్నారు. వ్యవసాయానికి సంబంధించి అన్ని అంశాలను చర్చించుకోవటానికి, పరిష్కరించుకోవటానికి ఉపయోగపడుతుందన్నారు. రైతుల మధ్య ఐకమత్య వాతావరణం నెలకొల్పి, రైతులంతా ఒక్కతాటిపై నడిచేందుకు రైతువేదికలు నిరుపమానంగా ఉంటాయన్నారు. లాభసాటి వ్యవసాయం చేయటానికి గాను వారిని సమన్వయం, సంఘటితం చైతన్యవంతులుగా చేయటంలో రైతు వేదికలు ప్రత్యేక భూమిక పోషిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ మంజుల, పిఏసిఎస్ ఛైర్మెన్ రాంచెంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ ఉమాదేవి నర్సింలు, స్థానిక సర్పంచ్ వెంకటేష్ యాదవ్, రైతు బంధు అధ్యక్షులు సత్యం, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రెసిడెంట్ అనిల్, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ రైతు బంధు అధ్యక్షులు, పార్టీ గ్రామ అధ్యక్షులు ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జీవన్ రెడ్డి జన్మదిన సంబరాలు

### తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు అభిమానులు





జగిత్యాల, జనవరి 05 (ప్రజాపాలన): జగిత్యాల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను తన నివాసంలో అంగరంగా వైభవంగా జరుపుకున్నారు. భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు జీవన్ రెడ్డి నివాసానికి తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. తన నివాసంలోకి వచ్చిన జనం గూమి కూడడంతో సందడే సందడిగా ఉండడంతో చూసిపోయే జనం ఎలక్షన్ సందడిగా ఉందని ఉగ్రుతలుగారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ జువ్వాడి నర్సింగరావు కృష్ణారావు మెడిపెల్లి సత్యం గిరి నాగభూషణం తాటిపర్తి దేవేందర్ రెడ్డి బండ శంకర్ నక్క జీవన్ కల్లెపల్లి దుర్గయ్య గుండ మధు జున్ను రాజేందర్ బాపురెడ్డి గాజుల రాజేందర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడో రోజు దీక్ష ను ప్రారంభించిన రైతు రాష్ట్ర మహిళా నాయకురాలు మందడపు రాణి

మధిర, జనవరి 05, ప్రజాపాలన : ఢిల్లీ రైతు దీక్షకు మద్దతుగా మధిరలో అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన మూడో రోజు దీక్ష ను ప్రారంభించిన రైతు రాష్ట్ర మహిళా నాయకురాలు మందడపు రాణి గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం తెచ్చిన కార్పొరేట్ అనుకూల రైతు వ్యతిరేక మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, కేంద్ర విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధరలు రైతులకు హక్కుగా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో రైతులు చేస్తున్న ధర్నా 39 రోజులు అవుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవట్లేదని తెలిపారు... ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేని ఎడల రైతు సంఘాల, ప్రతిపక్షాల పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమాలతో పాటు ధర్నా కార్యక్రమాలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వ మెడలు వంచుతామని తెలిపారు.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను



రాష్ట్రముఖ్యమంత్రి వ్యతిరేకించిన తర్వాత ఢిల్లీ వెళ్లి వచ్చి మరలా చట్టాలకు అనుకూలంగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని దీనికి టీఆర్ఎస్ పార్టీ శాసనసభలో తీర్మానం చేసి పంపించాలని డిమాండ్ చేశారు.. నిరసన దీక్షల్లో పాల్గొన్న వారిలో ఆవుల కిరణ్ కుమార్ పులి బండ్ల చిట్టిబాబు అన్నవ రా పు సత్యనారాయణ పెరుమలపల్లి ప్రకాష్ రావు చి రువీధుల శ్రీనివాసరావు మందడపు అప్పారావు వు పత్రి దుర్గాప్రసాద్ అన్నవరపు నెమలి అయ్య ధనలక్ష్మి దీక్షలో పాల్గొన్నారు..

ఈ దీక్షలకు సంఘీభావంగా సిపిఎం పార్టీ టౌన్ సెక్రటరీ శీలం నరసింహారావు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఉట్ల కొండలరావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అధ్యక్షులు వడ్రాణపు మధు, మురళీ, రైతులు వివిధ ప్రజాసంఘాల,విద్యార్థి సంఘులు, మహిళా సంఘాల కార్మికులు సంఘీభావం తెలిపారు.

# పసుమర్తి పద్మజ కుమారి, నందకిషోర్‌లకు చిరు సన్మానం



మధిర, జనవరి 05, ప్రజాపాలన : స్థానిక శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం నందు ది 16 12 2020 నుండి 13 1 2021 వరకు పేరుమళ్ల ఆనతి తో జరుగు ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి సమాశ్రయనాలు అనుగ్రహం బడి, శ్రీ త్రిదండి అష్టాక్షరి సంపత్కుమార రామాను జయ జీయర్ స్వామి వారి వద్ద సంప్ర దాయ గ్రంథాధ్యయనం చేసిన శ్రీమతి పద్మజా కుమారి గారు మధిర విచ్చేసి ప్రవచనాలు (గోష్టి) బోధిస్తున్న దంపతులకుమధిర సేవా సమితి ఆధ్వర్యంలో మిరియాల కాశీ విశ్వేశ్వరరావు, పద్మజా దంపతులచే వారి ఇంటి వద్ద చిరు సన్మానం చేసినారు. ఈ సన్మాన కార్యక్రమం లో అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, ఉపాధ్యక్షులు కోమటిడి శ్రీనివాసరావు, కోశాధికారి లక్ష్మణ్, పబ్లిక్ రిలేషన్ చైర్మన్ షేక్ జాంగిర్, బసవరాజువాసుదేవరావు, పాల్గొన్నారు.

# మధిర సేవా సమితి ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్లు పంపిణీ కార్యక్రమం



మధిర, జనవరి 05, ప్రజాపాలన : స్థానిక మెయిన్ బజార్ నందు, మధిర సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో వినాయకుని ఆలయం దగ్గర ఆదివారం రోజున ఆవిష్కరించబడిన నూతన క్యాలెండర్లను ఈ రోజు మొదటి రోజున పంపిణీ చేపట్టడం జరిగిందిలి. ఈ పంపిణీ కార్యక్రమమును మధిర సేవా సమితి బాధ్యులు అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు,జనరల్ సెక్రెటరి మిర్యాల కాశీ విశ్వేశ్వరరావు, కోశాధికారి యర్రా లక్ష్మణ్, పబ్లిక్ రిలేషన్ చైర్మన్ షేక్ జహంగీర్ పాల్గొన్నారు.



**కోమటిడి రంగారావు గారి జ్ఞాపకార్థం సందర్భంగా వారి సతీమణి లక్ష్మి సీతమ్మ గారు, వారి కుమారుడు కోమటిడి శ్రీనివాస రావు గారు, మనుమలు కోమటిడి భరత్, కోమటిడి చరణ్ గార్లు డాక్టర్ వసంత్ అమ్మగారి మానసిక దివ్యాంగుల సేవాసదనము ప్రత్యేక పాఠశాల నందు అన్నవితరణ చేసినారు.**

# దిశల మాదిరిగా పలు కాలనీలు అభివృద్ధి





బాలాపూర్ : ప్రజాపాలన : బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంగళవారం నాడు 01వ,23వ డివిజన్లలోనీ స్థానిక కార్పొరేటర్లు పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, మరియు రాళ్లగుడా సంతోష శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో పలు కాలనీలలో కృష్ణ వాటర్ పైప్ లైన్, డ్రైనేజ్ పైప్ లైన్ పండితుల వేదవ్యాస్ చారి మంత్రోచ్ఛారణల మధ్య బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ లాచే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పి. విష్ణు, కుమార్ అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ.... కాలనీలో జరుగుతున్న వివిధ సమస్యలపై అవగాహన కల్పించడానికి మేయర్ , డిప్యూటీ మేయర్ లకు దృష్టికి తీసుకొచ్చారు. స్థానిక కార్పొరేటర్లు మాట్లాడుతూ.... కాలనీలో ప్రతి సమస్యను తీర్చడానికి మేయర్ మున్సిపల్ అధికారులు ముందుకు వస్తున్నారు. ఇంకా కాలనీలో అంతర్గత రోడ్లు, డ్రైనేజ్ లైన్లు ఈ కాలనీ లో కల్పించాల్సి ఉందని కాలనీ వాసులతో అన్నారు. మేయర్ మాట్లాడుతూ.... కాలనీ అభివృద్ధి చేయడానికి కాలనీవాసులు కార్పొరేషన్ తో కలిసి ముందుకు రావాలని కోరారు. ఇంటి టాక్సీ (పన్నులు) సక్రమంగా చెల్లించి కార్పొరేషన్ ఆదాయానికి సహకరించాలని ఆమె తెలిపారు. కాలనీవాసులు ఉన్న ప్రజలకు మౌలిక అవసరమైన సదుపాయాలు చేయడంలో మొదటి డివిజన్ అయినటువంటి కార్పొరేషన్ లోనే రెండో స్థానంలో ఉందన్నారు. స్థానిక కార్పొరేటర్ సహాయ సహకారంతో అన్ని సమస్యలు తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేసి, మేయర్ భర్త మాజీ వైస్ చైర్మన్ చిగురుంత నరసింహారెడ్డి జన్మదినం పురస్కరించుకొని కాలనీవాసులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అదేవిధంగా మేయర్ కు, మాజీ వైస్ చైర్మన్ కు డిప్యూటీ మేయర్ కు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, డి ఇ అశోక్ రెడ్డి, ఏ ఇ బిక్క నాయక్, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురుంత పారిజాత రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చిగురంత నరసింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కాలనీ ఉపాధ్యక్షులు మహేష్, కార్యదర్శి అశోక్ చక్రవర్తి, సంయుక్త కార్యదర్శి నీలకంఠం, కోశాధికారి బి.సత్యనారాయణ, కాలనీ సభ్యులు రజినీకాంత్ హనుమంత్ రెడ్డి , శ్రీధర్, రమాకాంత్, వేణుగోపాల్, కృష్ణ, ప్రసాద్, సుభాష్, భూపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలు అందించాలి

**జైకిసాన్ కోల్డ్ స్టోరేజీ ప్రారంభ కార్యక్రమంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క**



మధిర, జనవరి 05, ప్రజాపాలన : రైతులకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభా పక్ష నేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క కోరారు. మంగళవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లందులపాడు సమీపంలో మధిర మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మల్లాది వాసు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జైకిసాన్ కోల్డ్ స్టోరేజ్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిరలో విరివిగా పరిశ్రమలు ఏర్పాటు చేసి మధిరను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు పారిశ్రామికవేత్తల కృషి చేయాలని ఆయన కోరారు.

# ఉన్నత శిఖరాలు వైపు అడుగులు వేయాలి

**తెలుగు బుక్ ఆఫ్ రికార్డు లో ప్రతిభ కనబరిచిన సిద్ధార్థ ను అభినందించిన తాసిల్దార్ డి సైదులు**



మధిర, జనవరి 05, ప్రజాపాలన :మండల పరిధిలోని మాటూరు పేట ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి కందుల సిద్ధార్థ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం సంపాదించుకోవడం ఎంతో అభినందనీయమని ఈ విధంగానే చదువుతూ ఉన్నత శిఖరాలు వైపు అడుగులు వేయాలని స్థానిక తాసిల్దార్ డి సైదులు విద్యార్థి సిద్ధార్థ నం అభినందించి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, హిందీ టీచర్ చాంద్ బేగం దంపతులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ల జన్మదినోత్సవం



బాలాపూర్ : ప్రజాపాలన : రిపోర్టర్ల జన్మదినోత్సవాన్ని సోషల్ మీడియా సాంబశివ నిర్వహించారులి మంగళవారం నాడు జన్మదినోత్సవం జరుపుకుంటున్న నమస్తే తెలంగాణ పాత్రికేయుడు బిరుదు చందర్, ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు బీ.సి.ఎన్ ఛానల్ దొడ్డి శ్రీనివాస్, టీవీ 2 మోహన్ జన్మదిన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సిలువేరి సాంబశివ ముగ్గురికి శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న %జ%6 రిపోర్టర్ గంధం రమేష్, టీవీ 4 రిపోర్టర్ శ్రీకాంత్ , ఏ.పీ 24 ఐ7 ఛానల్ శేఖర్ పాషా, సి.వి.ఆర్ ఛానల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణితంలో ప్రతిభ చాటిన సిద్ధార్థ ను అభినందించిన భట్టి విక్రమార్క



మధిర, జనవరి 05, ప్రజాపాలన :గణితంలో ప్రతిభ చాటిన మార్టూరు హైస్కూల్ ఎనిమిదవ తరగతి విద్యార్థి సిద్ధార్థ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును అందుకున్న విషయం విదితమే. ఈ విషయాన్ని తెలుసుకున్న సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క విద్యార్థిని ఈరోజు అభినందించారు. అందుకు ప్రోత్సహించిన తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అభినందించారు.


ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |


# మదిర ప్రభుత్వ వైద్యశాల మార్చురీ రూమ్ కు ఫ్రీజర్ ఏర్పాటుకు రంగం సిద్ధం..అన్న ఫౌండేషన్



మధిర, జనవరి 05, ప్రజాపాలన : మధిర ప్రభుత్వ వైద్యశాల నందు మార్చురీ రూమ్ లో చనిపోయిన వారి దేహాలను భద్రపరచడం కోసం ఇబ్బంది పడుతున్న విషయాన్ని డాక్టర్ శ్రావణ్ కుమార్ డాక్టర్ అనిల్ కుమార్‌లి గార్లు అన్న ఫౌండేషన్ చైర్మన్ మేళం శ్రీనివాస్ యాదవ్ కు వివరించగా ఏర్పాటు చేయడానికి అన్న ఫౌండేషన్ సుమారు లిలక్ష రూపాయల వ్యయంతోలి ముందుకు వచ్చిన విషయం తెలిసినదే.రెండు మూడు రోజుల్లో ఏసీ ఫ్రీజర్ ను అందజేసే సమయంలో ప్రభుత్వ వైద్యులు లోపల లిఫ్లడ్ లైట్‌లి లు లికరెంట్ వైరింగ్‌లి మరియు రూము లోపల వైపున లిరంగులు వేయమనిలి కోరగా ఈరోజు లిడాక్టర్ శ్రావణ్ కుమార్ గారిలి



ఆదేశాల మేరకు లిడాక్టర్ అనిల్ కుమార్‌లి ఆధ్వర్యంలో లిఅన్న ఫౌండేషన్ చైర్మన్ మేళం శ్రీనివాస్ యాదవ్‌లి మరియు టీం సభ్యులు లిపర్యవేక్షించి కరెంట్ వైరింగ్‌లి తో పాటుగా లిమార్చి రూమ్ శుభ్రపరిచి రంగులు వేయించిలి పని అవయవాలు భద్రపరచుకునే వీలుగా లిస్టాండ్‌లి కూడా ఏర్పాటు పూర్తి అయిన వెంటనే ఫ్రీజర్ అందజేయడానికి పనులు ప్రారంభించారు. ఈ ప్రాంతంలోని ప్రమాదవశాత్తు మరణించిన వారు ఇతర ప్రాంతాల వారు వారి యొక్క చనిపోయిన అనంతరం దేహాలను భద్రపరచడం కోసం ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్య కు పరిష్కారం లభించిందని హాస్పిటల్ వద్ద ఉన్న ప్రజలు భావిస్తున్నారు.

# రైతు సంక్షేమం కోసం కృషి చేయాలి

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు**

మధిర, జనవరి 05, ప్రజాపాలన : రైతు సంక్షేమం కోసం కృషి చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కోరారు. మంగళవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లందుల పాడు గ్రామం వద్ద లిలైన్స్ క్లబ్ చైర్మన్ మల్లాది వాసులి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జైకిసాన్ హైటెక్ కోల్డ్ స్టోరోజి 2వ బ్లాక్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మార్కెట్ యార్డ్ పరిధిలో ఉన్న కోల్డ్ స్టోరేజీలు రైతులకు మెరుగైన సేవలు అందించాలనిఅయన కోరారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## వృద్ధాప్యంలో కండలు ఇక కరగవు



వయసు పైబడినకొద్దీ కండలు కరిగిపోతుంటాయి. వృద్ధాప్యంలో కాళ్లు, చేతుల్లోని కండరాలు కరిగిపోయి బక్కచిక్కినట్లు కనిపిస్తుంటారు. అయితే అలా ఎందుకు అవుతుందో మాత్రం ఇప్పటివరకు ఎవరూ చెప్పలేకపోయారు. దీనిపై పరిశోధన జరిపిన యూకేలోని మాంచెస్టర్ మెట్రోపాలిటన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు.. వయసుపైబడే కొద్దీ కాళ్లలోని కండరాలను నియంత్రించే 30 నుంచి 50శాతం నాడులు బలహీనపడిపోతాయని గుర్తించారు. దీంతో మెదడు, కండరాల మధ్య సంబంధం తెగిపోవడం వల్ల కండలు కరిగిపోతాయని శాస్త్రవేత్తలు తెలిపారు. అయితే ఈ నాడులు బలహీనపడటాన్ని తగ్గిస్తే కండరాలు కరగకుండా జాగ్రత్త పడొచ్చని పేర్కొన్నారు.

## వృద్ధ విలాపం!



'వృద్ధులను గౌరవించాలి'... బస్సుల్లోనో, బడి గోడలపైనో కనిపించే నీతి వాఖ్యమిది. దీనిని ఎవరూ ఆచరణలో చూపడం లేదు. దేశంలో ప్రతి ఇద్దరు వృద్ధుల్లో ఒకరు ఒంటరితనంలో బాధపడుతున్నారు. కనీసం ప్రేమగా మాట కలిపేవారు కూడా లేక కుంగుబాటుకు గురవుతున్నారు. తల్లిదండ్రులను వదిలేసి పిల్లలు తమ దారి తాము చూసుకోవడమే ఇందుకు ప్రధాన కారణం. ఈ పరిస్థితి పట్టణాల్లో మరీ ఎక్కువ గా ఉంది. 10 కోట్ల మందికి పైగా ఉన్న వృద్ధులున్న మన దేశంలో అనేక మంది మానసిక సమస్యలతో బాధపడడానికి ఒంటరితనమూ కారణమవుతోంది. 'భారత్‌లో మారుతున్న వృద్ధుల అవసరాలు, హక్కులు' అనే పేరుతో ఏజ్‌వెల్ అనే సంస్థ సర్వే నిర్వహించి ఈ వివరాలను వెల్లడించింది. 25 రాష్ట్రాల్లో 15 వేల మంది వృద్ధులతో ఈ సంస్థ మాట్లాడింది. ఇందులో 47.49 శాతం ఒంటరితనంతో గుబులుగా బతుకీడుస్తున్నారు. పట్టణాల్లో 5 వేల మంది సర్వేలో పాల్గొనగా వారిలో 3,205 మంది(64.1 శాతం) ఒంటరి జీవులే. ఇక పల్లెల్లో 10 వేల మంది సర్వేలో పాల్గొనగా వారిలో 39.19 శాతం కనీసం మాట పలకరింపునకూ నోచుకోవడం లేదు.

కారణాలివి..

సర్వేలో పాల్గొన్న వారిలో ఎక్కువ మంది తమ జీవిత భాగస్వామిని కోల్పోయిన వృద్ధులు, లేదా పిల్లలతో సంబంధం లేకుండా కేవలం భార్యతో కలిసి విడిగా జీవిస్తున్న వారున్నారు. ఇది వారిలో ఒంటరి తనం భావనను పెంచుతోంది. ఇలా జీవిస్తున్న వారు 36.78 శాతం ఉన్నారు.

కుటుంబంతో కలిసి ఉంటున్న వారి విషయంలోనూ 27.3 శాతం వృద్ధులు.. కుటుంబ సభ్యులెవరూ పెద్దగా పట్టించుకోక పోవడంతో నలుగురిలో ఉండి ఒంటరితనాన్ని అనుభవిస్తున్నారు.

19.06% అనారోగ్యం కారణంగా, 12 % సామాజికంగా సంబంధాల్లేక ఏకాకులవుతున్నారు.

ప్రతి ఐదుగురిలో ఒకరికి ఒంటరితనం వల్ల మానసికసమస్యలతో కౌన్సెలింగ్ తప్పనిసరి అవుతోంది.

# శతమానం భవతి

ముప్పై ఏళ్లకి ఆయాసం, నలభై ఏళ్లకి నీరసం.. ఇటీవల చాలామందిలో చూస్తున్న పరిస్థితి ఇది. ఇక యాభయ్యో పడిలో పడితే గుప్పెడు మాత్రలు మింగుతూ ఇంటిపట్టున కృష్ణారామా అనుకుంటూ కూర్చోవలసిందే! మన దగ్గర ఇలా ఉంటే జపాన్ దగ్గరున్న 'ఒకినావా' దీవి వాసులు మాత్రం శతాధికవృద్ధులుగా ప్రపంచ ప్రఖ్యాతి పొందుతున్నారు. అక్కడి 'జిరోమాన్ కిమురా' అనే ఓ శతాధిక వృద్ధుడు ఏకంగా 116 ఏళ్లదాకా బతికి ఇటీవల కొత్త రికార్డు సృష్టించాడు. ఇతనికి ముందు మిసావో ఒకావా అనే మహిళ 115 ఏళ్లు జీవించిన శతాధికురాలిగా పేరు తెచ్చుకుంది. జపనీయులు వందేళ్లు జీవిస్తూ పేరు తెచ్చుకుంటే, ఒకినావా వాసులు ఏకంగా సెంచరీ కూడా దాటేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తున్నారు. అయితే వీళ్లింత సుదీర్ఘకాలం జీవించటం వెనకో ఆరోగ్య రహస్యం ఉంది. అదే...'ఒకినావా డైట్'.

ఒకినావా అనేది జపాన్‌లోని ఓ దీవి. ఈ దీవిలోని వాళ్లంతా నిండు నూరేళ్లపాటు జీవించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. మరి దీర్ఘాయుష్షు కోసం వీళ్లంతా ఏం తిన్నారు? ఆ వివరాలు తెలియాలంటే ఒకినావా ఆహారశైలి గురించి తెలుసుకోవాలి.

ఒకినావా 'చిలకడ దుంప'

ఒకినావా ద్వీపంలో ఇప్పుడు కనిపించే శతాధిక వృద్ధులందరూ 1903 – 1914 మధ్యకాలంలో పుట్టినవాళ్లే! వీళ్ల జీవితంలో మొదటి పావు భాగం వరకు... అంటే 1940 వరకూ ఎక్కువ శాతం, దాదాపు 60 శాతం క్యాలరీలను ఒకే ఒక పదార్థం నుంచే తీసుకున్నారు. అదే 'ఐమో'. ఐమో అనేది ఒకినావా ద్వీపంలోని చిలకడ దుంప. వంకాయ లేదా పసుపుపచ్చ రంగులో ఉండే ఈ స్వీట్ పొటాటో 400 ఏళ్లకు పూర్వం అమెరికా నుంచి ఈ దీవికి తరలి వచ్చింది. దీన్లో అత్యధిక ఫ్లావనాయిడ్స్, విటమిన్ సి, కెరోటినాయిడ్స్, ఆలస్యంగా ఖర్చుయ్యే పిండి పదార్థాలున్నాయి.

తక్కువ క్యాలరీలు: ఒకినావా వాసులు జపనీయుల కంటే 20 శాతం తక్కువ క్యాలరీలున్న ఆహారం తింటారు. ఒక గ్రాము ఆహారానికి ఒక గ్రాము క్యాలరీ ఉండేలా చూసుకుంటారు. వాళ్ల బిఎమ్ఐ (బాడీ మాస్ ఇండెక్స్) సుమారుగా 20. దీన్నిబట్టి క్యాలరీలను కంట్రోల్ చేస్తే బరువు అదుపులో ఉండటంతోపాటు ఈ కింది ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఆరోగ్యం మెరుగవుతుంది... వృద్ధాప్యం ఆలస్యమవుతుంది.



ఒకినావాలు పళ్లు, కూరగాయలను గ్రీన్, ఆరెంజ్, ఎల్లో (జిఓవై)...ఈ మూడు రంగుల్లో వర్గీకరించుకుటారు. ఈ రంగుల్లో ఉండే పళ్లు, కూరగాయలు, దుంపలను మాత్రమే తింటారు. జిఓవై ఫుడ్‌లో విటమిన్ ఎ, విటమిన్ సి, బీటా కెరోటిన్, లుటీన్, గ్జాంథీన్ వంటి పోషకాలుంటాయి.

తక్కువ చక్కెర, కొవ్వులు: ఆరోగ్యాన్ని శుష్కింపజేసేవి చక్కెర, కొవ్వులే! కాబట్టి 'ఒకినావా డైట్'లో వీటికి స్వల్ప స్థానం ఉంటుంది. వీళ్ల దైనందిన ఆహారంలో 25 శాతం చక్కెర, కొవ్వులు ఉంటాయి. మిగతా 75 శాతం పప్పుధాన్యాలతో నిండి ఉంటుంది. కాబట్టే వీళ్లకు హృద్రోగాలు, గుండెపోట్లు రావు.

కూరగాయలు, సముద్రాహారం: ఎక్కువమంది ఒకినావాలు శాకాహారులే! వాళ్లుండే ప్రదేశం దీవి కాబట్టి వీళ్లలో కొందరు సముద్రాహారం కూడా తింటారు. అయితే తక్కువ మొత్తంలో చేపలు, ఎక్కువగా కూరగాయలు తింటారు. ఇక మాంసం, డైరీ ఉత్పత్తులు, గుడ్లకు సాధ్యమైనంత దూరంగా ఉంటారు. ఒకినావా డైట్ ఎంతో క్రమశిక్షణతో కూడుకున్నది. ఆరోగ్యానికి మేలు చేస్తూ ఆయుష్షని కాపాడే పదార్థాలను ఆచితూచి ఎంచుకోబట్టే అక్కడివాళ్లకు అంత దీర్ఘాయుష్షు.

## ఒంటరితనం ఒడిలో...



ఇటీవల కాలంలో చాలామంది సీనియర్ సిటిజన్స్ తీవ్రమైన డిప్రషన్‌కు లోనవుతున్నారు. ముఖ్యంగా విదేశాల్లో ఉన్న పిల్లలు తల్లిదండ్రుల సంరక్షణా బాధ్యతను బంధువులు లేదా పనివాళ్ల చేతుల్లో పెట్టేస్తున్నారు. సీనియర్ సిటిజన్లలో పెరుగుతున్న డిప్రషన్‌కు ఇది ప్రధాన కారణమని మానసిక శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. పిల్లలు దగ్గర లేక పనివాళ్ల దయాదాక్షిణ్యాల మీద సీనియర్ సిటిజన్లు ఆధారపడవలసి వస్తోంది. ఫలితంగా తీవ్రమైన ఒంటరితనాన్ని వీళ్లు ఫీలవుతున్నారు. కొందరు వృద్ధులైతే ఆ ఒంటరితనాన్ని భరించలేక ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. చండీఘడ్‌లో ఈ పరిస్థితులు బాగా కనిపిస్తున్నాయని మానిసిక నిపుణులు పేర్కొన్నారు. 'తల్లిదండ్రులు ఈ వయసులో పిల్లల నుంచి ప్రేమ, వాత్సల్యాలు, అండదండలు కోరుకుంటార'ని నిపుణులు చెప్తున్నారు. చండీఘడ్‌లో ఇలాంటి సీనియర్ సిటిజన్ బాధితుల సంఖ్య రెట్టింపు అయిందని గణాంకాలు చెప్తున్నాయి. చండిఘడ్‌లోని పోస్టు గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సంస్థకు చెందిన సైకియాట్రిస్టు నిపుణులు మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల కాలంలో చండీఘడ్‌లో ఒంటరితనంతో బాధపడుతున్న సీనియర్ సిటిజన్ల సంఖ్య రెట్టింపు అయిందని వెల్లడించారు. 2008 ఒపిడిలో నమోదైన సీనియర్ సిటిజన్ కేసులు 580 ఉండగా, 2016 నాటికి వీరి సంఖ్య రెట్టింపు అంటే 1,488 అయిందని చెప్పారు. 'గతంలో పిల్లలతో ఆసుపత్రికి వచ్చే సీనియర్ సిటిజన్లు ఇప్పుడు సర్వెంట్లతో వస్తున్నారు. మానసిక సమస్యలతోపాటు ఆరోగ్య సమస్యలు కూడా వీరిని బాధిస్తుంటాయి. దీంతో ఒంటరిగానే వైద్యుల వద్దకు వీళ్లు వెళ్లాల్సివస్తోంది' అని మానసిక వైద్యులు ఒకరు తెలిపారు. అలాగే సీనియర్ సిటిజన్లు ఎక్కువగా డెమన్షియా అనే మానసిక సమస్యతో బాధపడుతున్నారు. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే సీనియర్ సిటిజన్లకు నిత్యం ఫిజికల్ యాక్టివిటీ, మెంటల్ యాక్టివిటీ అవసరమని నిపుణులు తేల్చారు. కథలు చెప్పడం, కొత్త సాంకేతిక పరికరాలను వాడడం వంటి పనుల్లో వారి బ్రెయిన్లను బిజీగా ఉంచితే వారు ఒంటరితనాన్ని అధిగమించగలరు. సమాజ సేవలో సైతం పాలుపంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. 'రిటైర్డ్ లైఫ్ గడపకుండా తమ హాబీలను కొనసాగిస్తూ నిత్యోత్సాహంగా ఉండాలి. ఇలా చేయడం వల్ల వాళ్లు నిరంతరం యంగ్‌గా ఉంటారు. అప్పుడు తమది ఓల్డ్ ఏజ్ కాదు... 'గోల్డ్ ఏజ్' అని వాళ్లు అనుకుంటారు' అని మానసిక నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

## మలివయస్సుకి పీచు రక్షణ!

యాభై సంవత్సరాలకి ముందు ఎలాంటి ఆహారం తీసుకున్నా, యాభై దాటిన తరువాత మాత్రం తాము తీసుకునే ఆహారంలో కచ్చితంగా పీచు ఉండే విధంగా చూసుకోవాలి అంటున్నారు ఆస్ట్రేలియా యూనివర్సిటీ పరిశోధకులు. యాబై నుంచి డెబ్బై సంవత్సరాల మధ్య వయస్సుగల సుమారు 1500 మంది మీద వీరు సుదీర్ఘ కాలం పాటు అధ్యయనం నిర్వహించారు. వీరిలో కొందరికి మామూలు ఆహారం అందించారు. మిగతా వారికి పీచు అధికంగా కలిగిన ఆహారాన్ని అందించారు. కొన్ని రోజుల అనంతరం వీరిని పరిశీలించగా, పీచు పదార్థాలు ఎక్కువగా తీసుకున్న వారిలో ఎక్కువమంది మునుపటి కన్నా మరింత ఆరోగ్యంగా ఉండగా, పీచు తీసుకోని వారిలో రకరకాల ఆరోగ్య సమస్యలు వీరి దృష్టికి వచ్చాయి. అవన్నీ సాధారణంగా వయస్సురీత్యా వచ్చే సమస్యలే అయినా, పీచు పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వలన వాటి బారి నుంచి చాలా వరకూ తప్పించుకోవచ్చు అని పరిశోధనాకారులు అంటున్నారు.

# ఆ వయసులో ఆసరా

వయసు మీరిన పెద్ద వాళ్లు ఇంట్లో ఉంటే వాళ్లని సౌకర్యంగా ఉంచాలి. సురక్షితంగా చూసుకోవాలి. అందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే... వాళు అన్ని రకాలుగా సేఫ్‌జోన్‌లో ఉన్నట్టు భావిస్తారు.

బరువు తక్కువ ఉన్న చిన్న జగ్ నిండా నీళ్లు నింపి అందుబాటులో ఉంచాలి. నీళ్లు తరచుగా తాగుతుండమని చెప్పాలి వాళ్లకు. శరీరానికి సరిపడా నీటిని అందించడం వల్ల తలనొప్పులు, నిద్రలేమి, ఆకలి మందగించడం వంటి ఇబ్బందులు ఎదురు కావు. ఒక్క ముక్కలో చెప్పాలంటే మంచి నీళ్లు సరిపడా తాగితే బోలెడు అనారోగ్యాల్ని దరిచేరనీయకుండా జాగ్రత్తపడొచ్చు.

ఇంట్లో ఎక్కడపడితే అక్కడ అద్దాలు ఉంచొద్దు. ఆ అద్దాలు చూసి పెద్దవాళు తికమక పడే అవకాశం ఉంది. కొన్నిసార్లు వాళ్ల ప్రతిబింబాన్ని వాళ్లే గుర్తించలేని స్థితిలో ఉంటారు. అద్దం ముందు నడిచినప్పుడు కూడా గందరగోళ పడతారు. ఒకవేళ అద్దాలు పెట్టడం తప్పదంటే చిన్న అద్దాల్ని గోడల మీద కాస్త ఎత్తులో అమర్చాలి.

ఫోన్, రిమోట్ డయల్, నెంబర్ ప్యాడ్‌ల మీద అంకెలు, అక్షరాలు పెద్ద సైజులో ఉండాలి. ఇంట్లో డిజిటల్ క్లాక్స్ ఉంచాలి. సంప్రదాయ గడియారాల్లో కంటే డిజిటల్ క్లాక్స్‌లో చదవడం సులభంగా ఉంటుంది.

ఇక వాళ్లు వేసుకునే దుస్తుల రంగుల విషయంలో కూడా జాగ్రత్త వహించాలి. నలుపు, లేత గోధుమరంగు, తెలుపు, క్రీం, ఆకుపచ్చ రంగులవి దస్తులు అయితే వాళ్ల బట్టల్ని వాళ్లు సులభంగా తీసుకోగలుగుతారు. వార్డ్‌రోబ్‌లో షర్ట్స్ అన్నీ ఒక పక్కకి, ప్యాంట్లు, షార్ట్స్, లుంగీలు మరో పక్కకి సర్దాలి. అలాగే చీరలు, స్కర్ట్స్ వంటివి ఒక పక్కన, బ్లౌజ్‌లు, కుర్తా టాప్స్ మరో పక్కన సర్దాలి. వాడని బట్టలు వార్డ్ రోబ్ నుంచి తీసేయాలి.

ఈ జాగ్రత్తలన్నింటితో పాటు ఇంట్లో మీరు తీసుకునే నిర్ణయాల్లో వాళ్లని కూడా భాగస్వాములు చేయాలి. ఇలా చేయడం వల్ల వయసు మీద పడటంతో తమకి ప్రాధాన్యత తగ్గింది అనే భావన వాళ్లలో తలెత్తదు. మరో ముఖ్యమైన విషయం వాళ్ల ముందు ఎక్కువ చాయిసలు ఉంచితే ఎంపిక చేసుకోవడంలో గందరగోళానికి గురయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితి ఎదురుకాకుండా ఉండాలంటే వాళ్లకి నచ్చే వాటినుండి కొన్ని చాయిసలు ముందుపెట్టాలి. వాటి నుంచి ఎంపిక చేసుకోమని చెప్పాలి.

# కాళ్ల మీద కన్నేయండి!

కొన్ని ఆరోగ్య సమస్యలు చాప కింద నీరులా శరీరాన్ని కుదేలు చేస్తాయి. అలాంటివాటిలో 'వెరికోజ్ వెయిన్స్' ఒకటి. అయినా 'ఆ సమస్య మనకెందుకొస్తుందిలే! మనమేం వృద్ధులం కాదు, కాయకష్టం చేసుకునేవాళ్లం కాదు' అనుకుంటున్నారా? కానీ ఇది 14 నుంచి 90 లోపు వయసున్న ఎవరికైనా, ఎప్పుడైనా రావొచ్చు. పురుషులతో పోలిస్తే స్త్రీలలోనే ఈ సమస్య ఎక్కువ. శ్రమజీవులకే కాదు, ఇంటి పట్టున ఉండేవాళ్లలోనూ ఈ ఇబ్బంది తలెత్తవచ్చు. వెరికోజ్ వెయిన్స్ సర్వసాధారణమైన సమస్య.ప్రపంచవ్యాప్తంగా 20% మంది ఈ సమస్యతో బాధపడుతున్నారంటే ఇది ఎంత సాధారణమైనదో అర్థం చేసుకోవచ్చు. అసలీ సమస్య ఎందుకు తలెత్తుతుంది? దీనికి కారణాలేంటి?

వెరికోజ్ వెయిన్స్ అంటే?

కాళ్లలో రెండు రకాల సిరలుంటాయి. పైకి కనిపించే 'సూపర్‌ఫిషియల్ వెయిన్స్', చర్మం అడుగున 'డీప్ వెయిన్స్' అనే రెండు రకాల సిరల్నమాట. వీటిలో చర్మం అడుగున ఉండేవి మన కళ్లకు కనిపించవు. ఉబ్బినట్టు కనిపించేవి సూపర్‌ఫిషియల్ వెయిన్స్ మాత్రమే! అయితే ఈ రెండు రకాల సిరలూ కాళ్ల నుంచి రక్తాన్ని గుండెకు చేరవేస్తూ ఉంటాయి. ఆ మార్గంలో కవాటాలు చెడిపోతే రక్తం పూర్తిగా పైకి ఎగబాకలేక కాళ్లలోనే నిలిచిపోతూ ఉంటుంది. సిరల్లో ఉండే వన్ వే వాల్వ్‌లు రక్తం పైకి వెళ్లాక మూసుకోవాలి. కానీ అవి చెడిపోవడం వల్ల రక్తం పైకి వెళ్లకుండా కిందకే వచ్చేస్తుంది. పైకి కనిపిస్తే వాటిని తేలికగానే కనిపెట్టవచ్చు. కానీ కొందరికి డీప్ వెయిన్స్ ఉబ్బుతాయి. వీటిని కనిపెట్టడం కష్టం.

ప్రారంభంలోనే కనిపెట్టాలి!

చర్మం అడుగున ఉండే వెరికోజ్ వెయిన్స్ ఉబ్బితే స్పష్టంగా కనిపిస్తాయి. కానీ పిక్కల లోపలి సిరలు ఉబ్బితే కంటికి ఏమీ కనిపించదు. కాబట్టే ఈ మధ్య కాలంలో ఈ సమస్యను వెరికోజ్ వెయిన్స్‌గా సంబోధించడానికి బదులు 'వీనస్ ఇన్‌కాంపిటెన్స్' అంటున్నారు. వీనస్ ఇన్‌కాంటినెన్స్ అంటే... ఓ సమస్య కారణంగా సిరలు పని చేయడం మానేయడం. అయితే ఏ సిరలు ఉబ్బినా సమస్య తాలూకు లక్షణాలు కొన్ని ఉంటాయి. అవేంటంటే...

కాళ్లు నల్లబారడం

అరగంట లేదా గంటపాటు నిలబడితే కాళ్లలో నొప్పి, కాళ్లు లాగుతూ ఉండడం

కాళ్లు బరువనిపించడం

సాయంకాలమవుతున్నకొద్దీ కాళ్లు లాగేస్తూ ఉండడం, వాయడం, నొక్కించుకోవాలనిపించడం.

పాదాల్లో పుండ్లు

చర్మం రంగు మారి, పొట్టు రాలడం

ఇవీ కారణాలు!

వెరికోజ్ వెయిన్స్ తలెత్తడానికి ఇదీ కారణం అని నిర్దిష్టంగా చెప్పలేం! కానీ వంశపారంపర్యంగా సంక్రమించే గుణం దీనికుంది. అలాగే జన్యువుల్లో లోపాల వల్ల కూడా కొందర్లో ఈ సమస్య కనిపించవచ్చు. అయితే ఒకసారి ఈ సమస్య మొదలైతే ఎక్కువసేపు నిలబడి ఉద్యోగాలు చేసే టీచర్లు, ట్రాఫిక్ కానిస్టేబుళ్లు మొదలైన వాళ్లలో సమస్య మరింత తీవ్రమవుతుంది. అంతకు ముందువరకూ ఈ సమస్య లేకపోయినా కొత్తగా మొదలైతే కూడా ఇది క్రమేపీ పెరుగుతూ పోతుంది. అలాగే ఊబకాయుల్లో కూడా ఈ సమస్య తలెత్తే అవకాశం ఉంటుంది. వెరికోజ్ వెయన్స్ రాకుండా ఉండాలంటే పిక్క భాగం కదులుతూ ఉండాలి. కానీ ఎక్కువ సమయం పాటు కూర్చునే ఉద్యోగాలు చేయడం, ఇంట్లో ఉన్నప్పుడు కూడా ఎక్కువగా విశ్రాంతిలో గడపడం వల్ల పిక్క భాగానికి తగిన వ్యాయామం దొరకట్లేదు. ఇలాంటి సెడెంటరీ లైఫ్ స్టయిల్ వల్ల కూడా వెరికోజ్ వెయిన్స్ సమస్య మొదలవ్వొచ్చు.

వెరికోజ్ వెయిన్స్ రాకుండా!

వెరికోజ్ వెయిన్స్ వచ్చే వీలుండే జన్యువులు కలిగి ఉంటే ఈ సమస్య కచ్చితంగా వస్తుంది. తల్లితండ్రుల నుంచి పిల్లలకూ ఇది సంక్రమించవచ్చు. అయితే ఈ ఇబ్బంది తలెత్తకుండా ఉండాలంటే వెరికోజ్ వెయిన్స్ వచ్చే వీలున్న వాళ్లు, కొన్ని ఆరోగ్యపరమైన అలవాట్లను అలవరుచుకుంటే కొంత మేరకు నియంత్రించవచ్చు. అలాగే వెరికోజ్ వెయిన్స్ వచ్చినా, అది మరింత తీవ్రతరం కాకుండా కూడా నియంత్రించుకోవచ్చు. వంశపారంపర్యంగా సంక్రమించే వీలు లేకపోయినా నిలబడి ఉద్యోగాలు చేసేవాళ్లు, ఎక్కువ సమయంపాటు కూర్చుని ఉద్యోగాలు చేసేవాళ్లు కాలి పిక్కలు కదిలేలా కొన్ని జాగ్రత్తలు తప్పక పాటించాలి. అవేంటంటే....

నిలబడి ఉద్యోగాలు చేసేవాళ్లు ప్రతి పది నిమిషాలకోసారి పది అడుగులు అటూ ఇటూ నడవాలి. ఇలా ప్రతి పది నిమిషాలకూ చేస్తూ ఉండాలి.

టీచర్లు ఉన్న చోటనే నిలబడకుండా క్లాస్‌రూమ్‌లో అటూ ఇటూ నడుస్తూ ఉండాలి.

స్థూలకాయుల్లో వెరికోజ్ వెయిన్స్ వచ్చే అవకాశాలు 30 నుంచి 40% ఎక్కువ. కాబట్టి బరువు తగ్గించుకోవాలి.

ఎక్కువ సమయంపాటు కూర్చుని ఉద్యోగం చేసేవాళ్లు కూడా కూర్చున్న చోటే కాలి పిక్కలు కదిలే వ్యాయామాలు చేయాలి. ప్రతి అరగంటకూ లేచి కనీసం 5 నిమిషాలపాటైనా నడుస్తూ ఉండాలి. స్నానం చేస్తున్న ప్రతిసారీ కాళ్ల మీద దృష్టి పెట్టాలి. రంగు మారుతున్నాయేమో గమనించాలి.

నిర్లక్ష్యం చేస్తే?

విదేశాలతో పోలిస్తే మన దేశంలో వెరికోజ్ వెయిన్స్ మీద అవగాహన తక్కువ. కాబట్టే సమస్య తీవ్రమైన తర్వాత వైద్యులను కలుస్తూ ఉంటారు. వెరికోజ్ వెయిన్స్ వల్ల కాళ్ల నొప్పులుంటాయి. కాబట్టి ఆ నొప్పులతో కొందరు నడకను పూర్తిగా తగ్గించేస్తారు. దాంతో సమస్య మరింత తీవ్రమవుతుంది. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే...

కాళ్ల మీద చర్మం నల్లగా మారి, అందవిహీనంగా తయారవుతుంది. ఈ దశను నిర్లక్ష్యం చేస్తే కాళ్ల మీద పుండ్లు ఏర్పడతాయి.

ఉబ్బిన సిరల్లో రక్తం గడ్డలు ఏర్పడి (థ్రోంబోసిస్) గుండెకు చేరుకుని గుండె పోటుకు దారితీస్తాయి.


రక్తసరఫరా సరిగా జరగదు కాబట్టి తీవ్రమైన ఇన్‌ఫెక్షన్లూ కలగొచ్చు.

గర్భిణుల్లో!

30 నుంచి 50 ఏళ్ల లోపు మహిళల్లో వెరికోజ్ వెయిన్స్ సమస్య మొదలవ్వొచ్చు. మరీ ముఖ్యంగా గర్భిణుల్లో ఈ ఇబ్బంది తలెత్తే అవకాశాలు ఎక్కువ. గర్భంతో ఉన్నప్పుడు పెరిగిన శరీర బరువు వల్ల కాళ్లలోని సిరల మీద ఒత్తిడి పడుతుంది. దాంతో వెరికోజ్ వెయిన్స్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి. మరీ ముఖ్యంగా తల్లితండ్రుల్లో ఎవరికైనా వెరికోజ్ వెయిన్స్ ఉంటే గర్భిణులు మరింత అప్రమత్తంగా ఉండాలి. గర్భంతో ఉన్నా వైద్యుల సూచనల మేరకు పిక్కల కదలికలు పెంచే వ్యాయామాలు క్రమం తప్పకుండా చేయాలి. కొందరు గర్భిణుల్లో గర్భంతో ఉన్నప్పుడు కనిపించే వెరికోజ్ వెయిన్స్ ప్రసవం తర్వాత తగ్గిపోవచ్చు. ఇంకొందరికి ప్రసవం తర్వాత కూడా కొనసాగవచ్చు.

కాళ్ల మీద పుండ్లు

మధుమేహంతో సంబంధం లేని 'నాన్ డయాబెటిక్ అల్సర్లు' వెరికోజ్ వెయిన్స్ వల్లే ఏర్పడతాయి. ఈ సమస్యను పుండుగానే చూస్తారే తప్ప అది ఏర్పడడానికి కారణం గురించి ఆలోచించరు. చర్మం రంగు మారితే చర్మ వైద్యులను కలిసి, పైపూతలు, ఆయింట్‌మెంట్లు పూయడం చేస్తుంటారు. పుండు పడితే యాంటీబయాటిక్ క్రీమ్‌లు వాడుతూ ఉంటారు. ఇలా వెరికోజ్ వెయిన్స్ వల్ల ఏర్పడిన పుండ్లు నిర్లక్ష్యానికి గురై మరీ పెద్దవైతే పూర్తిగా కాలే తొలగించాల్సిన దుఃస్థితికీ దారితీయొచ్చు. కాబట్టి అకారణంగా కాళ్ల మీద పుండ్లు ఏర్పడితే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రతించాలి.



7 'ఎండోవీనస్ లేజర్ సర్జరీ'తో సత్ఫలితం!

వెరికోజ్ వెయిన్స్ సమస్య మందులతో తగ్గదు. కాళ్ల మీద వచ్చిన నలుపును ఎటువంటి ఆయింట్‌మెంట్లు, నూనెలూ తగ్గించలేవు. ఇలా చేయకూడదు కూడా! వెరికోజ్ వెయిన్స్‌ను తగ్గించాలంటే 'కన్జర్వేటివ్ లేదా సర్జికల్' వద్ధతులనే అవలంబించాలి. కన్జర్వేటివ్ మెథడ్‌లో వెరికోజ్ వెయిన్స్ సమస్య తీవ్రం కాకుండా కొన్నాళ్లపాటు సాక్స్ వేసుకోవచ్చు. సాక్స్‌కు బదులుగా చేతికందిన గుడ్డలు కట్టేయకూడదు. మెడికేటెడ్ సాక్స్ వేసుకుంటేనే సిరల మీద ఒత్తిడి పడుతుంది. సాక్స్ పద్ధతి కూడా ప్రారంభదశలో ఉన్న వెరికోజ్ వెయిన్స్‌కే పని చేస్తుంది. సాక్స్ కొంతవరకూ సమస్యను కంట్రోల్ చేస్తుంది కానీ నయం చేయదు. ఎప్పుడు సాక్స్ వేయడం మానేస్తే అప్పుడు తిరిగి వెరికోజ్ వెయిన్స్ ఉబ్బడం మొదలు పెడతాయి. కాబట్టి శాశ్వతంగా ఈ సమస్య తొలగించుకోవాలంటే లేజర్ సర్జరీని ఆశ్రయించాలి. పాత రోజుల్లో ఉబ్బిన సిరలను కత్తిరించి తీసేసేవాళ్లు. దీని ఫలితం 60 శాతమే! ఈ సర్జరీలో మత్తు ఇచ్చి, కోసి, సిరలను తీసేస్తారు. కాబట్టి కుట్లు పడతాయి. ఎక్కువ రోజులు ఆస్పత్రిలో ఉండాలి. కోలుకోవడానికి కూడా ఎక్కువ సమయం పడుతుంది. ఈ సర్జరీకి ప్రత్యామ్నాయంగా లేజర్ సర్జరీ ప్రస్తుతం అందుబాటులోకొచ్చింది. దీన్లో వెరికోజ్ వెయిన్స్‌ను నిర్ధారించుకోవడం కోసం వాడే స్కానింగ్ మిషన్‌ను ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్లి, ఏ సిరలు పని చేయట్లేదో వాటిలోకి లేజర్ ఫైబర్‌ను పంపిస్తారు. ఆ సన్నని ఫైబర్ ద్వారా చిన్న జల్లెడను పంపించి, కవాటాలు తిరిగి మూసుపోకుండా నియంత్రిస్తారు. 15 నిమిషాలు పట్టే ఈ సర్జరీ తర్వాత గంటకే ఇంటికెళ్లిపోవచ్చు. మరుసటి రోజు నుంచే పనులన్నీ చేసుకోవచ్చు.

వెరికోజ్ వెయిన్స్ అంటే బయటకి ఉబ్బిన రక్తనాళాలు కనిపించాలి అనుకుంటారు. కానీ అది అపోహ మాత్రమే! కేవలం 25% మందిలో మాత్రమే ఉబ్బిన సిరలు బయటకి కనిపిస్తాయి. మిగతా వాళ్లలో అంతర్గతంగా ఉబ్బి ఉంటాయి.

వెరికోజ్ అనే లాటిన్ పదానికి 'ఉబ్బడం' అని అర్థం. ఆకారం మార్చుకుని పెద్దగా తయారైన సిరలను 'వెరికోజ్ వెయిన్స్' అంటారు.

కాళ్లు నలుపెక్కుతాయి..

సిరలు ఉబ్బుతాయి.. కొద్దో గొప్పో నొప్పీ ఉంటుంది.. చూడడానికి ఎబ్బెట్టుగా ఉన్నా అంతగా ఇబ్బంది లేదని నిర్లక్ష్యం చేస్తాం! కానీ 'వెరికోజ్ వెయిన్స్'ను ఆదమరిస్తే అంతే సంగతులు! ఆలోచించండి!

## జూనియర్ ఎన్టీఆర్ కొత్త బాధ్యత.. వారికిక బ్రాండ్ అంబాసిడర్



టాలీవుడ్ అగ్ర నటుల్లో ఒకరైన జూనియర్ ఎన్టీఆర్ అలియాస్ తారక్ కొత్త అవతారం ఎత్తారు. ఇటీవల కాలంలో పెరిగిపోతున్న ఆన్ లైన్ మోసాలకు చెక్ చెప్పేందుకు.. ప్రజల్లో అవగాహన పెంచేందుకు వీలుగా కొత్త బాధ్యతకు ఓకే చెప్పారు. తెలంగాణ పోలీసులకు ప్రచార కర్తగా ఆయన వ్యవహరించనున్నారు. ఫేస్ బుక్ లో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి అమ్మాయిల్ని బురిడీ కొట్టించి.. ఫోన్ నెంబర్లు తీసుకొని వేధించే వారికి చెక్ పెట్టేలా.. అలాంటి వారి దుర్మార్గాలపై అమ్మాయిల్లో అవగాహన పెంచేందుకు వీలుగా తారక్ ప్రచారం చేయనున్నారు. 'ఫోన్ నెంబరు తీసుకుంటారు. ప్రేమ పేరుతో వల వేస్తారు. అభ్యంతరకర ఫోటోలు వాట్సాప్ లలో తెప్పించుకొని బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్నారు. ఇలాంటి ముఠాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి' అంటూ తెలంగాణ పోలీసులు రూపొందించిన వీడియోను జూనియర్ ప్రమోట్ చేశారు. ఫేస్ బుక్ ఫ్రెండ్ రిక్వెస్టు మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరుతున్నారు. ఒకవేళ ఎవరైనా బాధితులుగా మారితే ధైర్యంగా పోలీసులకు కంప్లైంట్ చేయాలని.. వారు అండగా నిలుస్తారంటూ పోలీసుల తరఫున అవగాహన కల్పిస్తున్నారు. ఆన్ లైన్ మోసాలకు చెక్ చెప్పేందుకు.. మహిళల్లో అవగాహన కల్పించేందుకు తారక్ ను తెలంగాణ పోలీసులు సీన్లోకి తీసుకురావటం వల్ల మేలు జరుగుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## కెమెరామెన్‌గా అల్లు అర్జున్.. ఏం క్యాప్చర్ చేశాడో చూడండి!



మెరుపు మెరిస్తే.. వాన కురిస్తే.. ఆకాశాన హరివిల్లు విరిస్తే.. అవన్నీ తమకోసమే అని సంబరపడతారు చిన్నారులు. ఆ సమయంలో వారి కళ్లలో కోటి కాంతులు విరజిమ్ముతాయి. ముఖంలో మిలియన్ల మెరుపులు విరబూస్తాయి. మరి ఆ పిల్లలు తనవాళ్లే అయినప్పుడు ఓ తండ్రి అనుభూతి ఇంకెంత మధురంగా ఉంటుంది? అలాంటి.. సిచుయేషన్స్ ను ఎల్లకాలం పదిలంగా దాచుకునేందుకు కెమెరాతో క్యాప్చర్ చేస్తుంటారు ఈ తరం ఫాదర్స్. తాజాగా.. అల్లు అర్జున్ కూడా అదే చేశారు. వాస్తవానికి స్టయిలిష్ స్టార్ తన టైనీ టాట్స్ గురించి ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో కబుర్లు చెబుతూనే ఉంటాడు. తనవైఫ్ స్నేహ కూడా అభిమానులతో సంతోషాలను షేర్ చేసుకుంటూనే ఉంటారు. ఇప్పుడు క్యూట్ చిల్డ్రన్ కోసం ఫొటో గ్రాఫర్ గా మారాడు స్టయిలిష్ స్టార్. తన పిల్లలు అర్హా అయాన్ తోపాటు మరో చిన్నారి కెమెరాకు స్పెషల్ ఫోజ్ ఇవ్వడంతో.. దాన్ని భద్రంగా క్యాప్చర్ చేశాడు బన్నీ. ఇందులో బన్నీ బేబీ క్వీన్ అర్హా ఇచ్చిన స్వీట్ స్మైల్ విత్ ఎక్స్ ప్రెషన్ ఎంత క్యూట్ గా ఉందో..! ఈ ఫొటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు స్టయిలిష్ స్టార్. ఫ్యాన్స్ ఈ ఫొటోకు షూట్ చేస్తున్న బన్నీకి లైకుల వర్షం కురిపిస్తున్నారు.

## మెగాస్టార్ పక్కన ఆ పాత్రలో అంటే నయనతార ఓకే అంటుందా..?



2019లో మోహన్లాల్ నటించిన బ్లాక్బస్టర్ మలయాళం మూవీ 'లూసిఫర్'. తెలుగులో ఈ సినిమా మెగాస్టార్ చిరంజీవి హీరోగా రీమేక్ కానుంది. ఇప్పటికే డైరెక్టర్ మోహన్ రాజా ఈ సినిమా బాధ్యతలను స్వీకరించి స్క్రిప్ట్ పనులలో ఉన్నాడు. తాజా సమాచారం ప్రకారం.. లూసిఫర్ తెలుగు వెర్షన్ స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయట. హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహించిన ఒరిజినల్ 'లూసిఫర్' రీమేక్ హక్కులను మెగాపవర్ స్టార్ రామ్చరణ్ సొంతం చేసుకున్నాడు. ఇక కొణిదెల ప్రొడక్షన్స్ బ్యానర్ పై లూసిఫర్ మూవీని నిర్మించనున్నాడు. లూసిఫర్ మలయాళంతో పాటు తెలుగులో డబ్ అయి విడుదలైంది కానీ ప్రేక్షకుల వరకు చేరుకోలేక పోయింది. అయినా హీరో పాత్రను మోహన్లాల్ చేసిన విధానం బ్రిలియంట్ డైరెక్షన్ క్రిటిక్స్ను బాగా మెప్పించాయి. అందుకే మలయాళంలో 'లూసిఫర్' బ్లాక్ బస్టర్ హిట్ అయింది. స్టార్ యాక్టర్ మోహన్లాల్ నటించిన క్యారెక్టర్ చిరంజీవికి బాగా నచ్చి ఆ పాత్రలో నటించాలని ఉత్సాహంగా ఉన్నాడు. తాజా సమాచారం ప్రకారం.. ఒరిజినల్ లూసిఫర్ లో నటి మంజు వారియర్ పాత్ర కూడా కీలకమైనది. అయితే తెలుగు వర్షన్ కోసం ఆ పాత్రలో లేడీ సూపర్ స్టార్ నయనతార నటించబోతున్నట్లు ఇండస్ట్రీలో వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తలో నిజం ఎంతో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే. మెగాస్టార్ నయనతారలు ఆల్రెడీ సైరా సినిమాలో భార్యభర్తలుగా నటించారు. మరి చూడాలి నయనతార నుండి ఎలాంటి సమాధానం రానుందో.. ఇక మెగా అభిమానులు మెగాస్టార్ ను 'లూసిఫర్' రీమేక్ లో చూసేందుకు చాలా ఉత్సాహంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా.. మెగాస్టార్ ప్రస్తుతం ఆచార్య సినిమా చేస్తున్నాడు. అటు నయనతార విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తోంది.

## వకీల్ సాబ్ టీజర్.. రికార్డులన్నీ బ్రేక్ చేస్తుందా?




సోషల్ మీడియా.. డిజిటల్ యుగంలో ప్రచారం పరంగా పోటీ అనేది విభిన్నంగా ఉంది. యూట్యూబ్ సహా ఇన్ స్టా.. ట్విట్టర్ వంటి చోట్ల దూసుకెళ్లడం స్టార్లకు ఇంపార్టెంట్ గా మారడంతో ఈ వేదికపై పోటీ రచ్చకు తెర లేపుతోంది. స్టార్ హీరోల సినిమాలు రిలీజవుతున్నాయి అంటే వాటికి సంబంధించిన ప్రమోషనల్ మెటీరియల్ ని వైరల్ చేసేందుకు ఫ్యాన్స్ అంతే పోటీపడుతున్నారు. ఇప్పుడు పవర్ స్టార్ పవన్ కల్యాన్ కంబ్యాక్ మూవీ వకీల్ సాబ్ ని బ్లాక్ బస్టర్ చేయాలన్న పంతం ఫ్యాన్స్ లో కనిపిస్తోంది. ఈ మూవీకి సంబంధించిన ఎలాంటి ప్రకటన వెలువడినా సోషల్ మీడియాల్లో అది వేగంగా వైరల్ అవుతోంది. పవన్ కంబ్యాక్ పెద్ద రేంజులో ఉండాలని రికార్డుల పరంగా సంచలనాలు సృష్టించాలని పవన్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఇదే సమయంలో వకీల్ సాబ్ నుంచి టీజర్ రిలీజ్ కి రెడీ అవుతోంది. ఈ టీజర్ అంతర్జాలంలో సరికొత్త రికార్డులు నెలకొల్పడం ఖాయంగానే కనిపిస్తోంది. పవన్ నటించిన అజ్ఞాతవాసి రిలీజై చాలా కాలం అవ్వడంతో ఫ్యాన్స్ ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్న వకీల్ సాబ్ టీజర్ పై భారీ అంచనాలే ఏర్పడ్డాయి. మోస్ట్ అవైటెడ్ టీజర్ పాత రికార్డులను బ్రేక్ చేస్తుందని భావిస్తున్నారు. ఇప్పటికే సోషల్ మీడియాల్లో పవన్ ఫ్యాన్స్ రచ్చ మామూలుగా లేదు. ఇతర స్టార్లతో పోలికలు పెడుతూ తమ ఫేవరెట్ హీరో రికార్డుల్ని మరోసారి గుర్తు చేసుకుంటున్నారు. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ పింక్ రీమేక్ గా వకీల్ సాబ్ తెరకెక్కుతోంది. ఇందులో శృతిహాసన్ కథానాయికగా నటిస్తుండగా.. నివేతా థామస్.. అంజలీలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. థమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని దిల్ రాజు - బోనికపూర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## స్టైలింగ్ లో స్టైలిష్ స్టార్ నే ఫాలో చేస్తున్నాడా?



స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ఏం చేసినా దానిని అనుసరించేందుకు లక్షలాదిగా ఫాలోవర్స్ ఉన్నారు. బన్ని అభిమానులే కాదు సెలబ్రిటీల్లోనూ తన స్టైలింగ్ ని అనుకరించాలని ఆరాటపడే వాళ్లు లేకపోలేదు. కాస్ట్యూమ్స్.. హెయిర్ కట్ .. బాడీ షేపింగ్ వగైరా వగైరా విషయాల్లో బన్ని ఒక ట్రెండ్ సెట్టర్ గా నిలిచాడు. ఇక అతడి డ్యాన్సులకు ప్రపంచవ్యాప్తంగా వీరాభిమానులున్నారు. ఆ స్టెప్పుల్ని ఇమ్మిటేట్ చేసేవాళ్లున్నారు. ఇకపోతే స్టైలింగ్ విషయంలో స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ని ఫాలో అవుతున్న హీరోల జాబితాలో ఇప్పుడు రామ్ పోతినేని పేరు వినిపిస్తోంది. ఈ టాలీవుడ్ ఎనర్జిటిక్ హీరో తనకంటూ ఓ స్టైల్ ని క్రియేట్ చేసుకుని యువతరంలో భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న సంగతి తెలిసినదే. టాలీవుడ్ లోనే అల్ట్రా స్మార్ట్ హీరోగా అతడికి గాళ్స్ లో ఇమేజ్ ఉంది. ఇకపోతే ఇటీవల రామ్ సింహం బొమ్మ లోగో ఉన్న స్టైలిష్ షర్ట్ తొడుక్కోవడంతో రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. బన్నీని రామ్ ఫాలో చేస్తున్నారా? అంటూ అభిమానులు చర్చించుకుంటున్నారు. ఇక ఇటీవల అల్లు అర్జున్ ఎక్కడ చూసినా సింహం బొమ్మ లోగో ఉన్న షర్ట్స్ మాత్రమే వేసుకుంటున్నాడు. నిహారిక వెడ్డింగ్ లో స్టైలిష్ స్టార్ ఈ బ్రాండ్ షర్ట్స్ వేసుకున్న ఫొటోలు బైటకు వచ్చాయి. అయితే ట్రెండ్ కి తగ్గట్లుగా స్టైలిష్ గా ఉండే స్టార్ హీరో బన్నీని మిగతా కుర్ర హీరోలు కూడా ఫాలో అవుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో రామ్ మీద తాజాగా జరిగిన ఫొటో షూట్ ఈ బ్రాండ్ షర్టింగ్స్ లో కనిపించారు. అది కేవలం ఎంపిక చేసుకున్న బ్రాండ్ వల్లనే అలా అంతా భావించారనుకోవచ్చు. ఇక బన్ని.. రామ్ ఎవరికి వారు ఎనర్జిటిక్ పెర్ఫామెన్సెస్ పరంగా డ్యాన్సుల పరంగా యూనిక్ స్టైల్ తో నవతరాన్ని అలరిస్తుంటారన్న సంగతి తెలిసినదే. రేసు గుర్రం ఒకరు అయితే ఇస్మార్ట్ శంకర్ ఇంకొకరు అన్నమాట.

## కో అంటే కోటీ.. కాసుల గలగలే.. రష్మిక ఆదాయం ఎంతో తెలుసా?



దీపంలో నూనె చూసి అది ఎంతసేపటి వరకు వెలుగునిస్తుందో అంచనా వేయొచ్చు. కానీ.. సిల్వర్ స్క్రీన్ పై తారల వెలుగు చూసి వారు ఎంతకాలం ప్రకాశిస్తారో చెప్పలేం. ఓవర్ నైట్లో స్టార్ అయిపోగలరు.. ఒక్కసినిమాతో 'తెర'మరుగై పోనూ గలరు. అందుకే.. వెలుగుతున్నప్పుడే అందరినీ వాడేస్తుంటారు సినీతారలు. ఇప్పుడు కన్నడ బ్యూటీ రష్మిక మందన్న కూడా అదే పనిచేస్తోంది. ప్రస్తుతం టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ ఎవరు అంటే వినిపించే పేర్లలో ముందు వరసలో ఉంటుంది రష్మిక మందన్న. కొంతకాలంగా సీనియర్ నటీమణుల హవా తగ్గడంతో.. ఈ బ్యూటీ రేంజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. ఇతర హీరోయిన్స్ పోటీ ఇస్తున్నప్పటికీ.. ఈ అమ్మడు ఏ మాత్రం తగ్గడం లేదు. ఇక ఆదాయం విషయంలోనైతే ఈ నాలుగేళ్లలో రష్మిక ఎక్కడికో వెళ్లిపోయింది.

**చేసిందల్లా హిట్టే..**

కన్నడ ఇండస్ట్రీలో ఒక హిట్టు అందుకుందో లేదో టాలీవుడ్ దర్శక నిర్మాతలను ఆకర్షించింది ఈ బ్యూటీ. 'ఛలో' సినిమాతో సింపుల్ ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు.. ఆ తరువాత వరుసగా అవకాశాలను అందుకుంటూ వచ్చింది. మధ్యమధ్యలో ఒకటీ అరా ఫ్లాప్స్ ఎదురైనప్పటికీ.. మెజారిటీగా చేసిన ప్రతీ సినిమా హిట్టే అన్నట్టుగా మారిపోయింది కన్నడ బ్యూటీ ఫేట్.

**ఇంతింతై..**

ఇక రష్మిక మందన్న ఆదాయం విషయానికి వస్తే ఈ బ్యూటీ ఒక సినిమాకు రూ. 2కోట్లకు తక్కువ తీసుకోవడం లేదని టాక్. గత ఏడాది సరిలేరు నీకెవ్వరు భీష్మ సినిమాలు కమర్షియల్ హిట్ గా నిలవడంతో సౌత్ లో ఈ అమ్మడి డిమాండ్ పెరిగింది. రెమ్యునరేషన్ విషయంలో ఏ మాత్రం తగ్గకుండా.. ఇంతింతై అన్నట్టుగా పెంచుకుంటూ వెళ్తోంది.

**కోట్ల రూపాయల ఆదాయం..**

2016లో రష్మిక సంపాదన రూ. 3కోట్లు మాత్రమేనని అంచనా. అంతకుముందు రూ. లక్షల్లోనే రెమ్యునరేషన్ అందుకునేది. వరుసగా బాక్సాఫీస్ హిట్స్ పడడంతో ఆమె ఆదాయం కూడా పెరుగుతూ వస్తోంది. 2017లో రూ. 7కోట్లకు పెరిగిన ఆమె ఇన్కమ్.. 2018లో రూ. 9.50కోట్లకు చేరింది. ఆ తర్వాత రెమ్యునరేషన్ మరో స్థాయికి వెళ్లడంతో 2019లో రష్మిక ఆదాయం రూ. 16కోట్లకు దగ్గరైందని టాక్.

**యాడ్స్ ద్వారా కూడా..**

కేవలం సినిమాల ద్వారానే కాకుండా.. ఇతర యాడ్స్ ద్వారా కూడా బాగానే ఆర్జిస్తోంది ఈ కన్నడ బ్యూటీ. 2020 చివరి నాటికి మొత్తం ఆదాయం రూ. 25కోట్లకు చేరిందని సమాచారం. ప్రస్తుతం అల్లు అర్జున్ తో ఈ భామ.. 'పుష్ప' సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ.. పాన్ ఇండియా లెవల్లో విడుదల కానుంది. బాలీవుడ్ లో కూడా ఒక సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ఈ బ్యూటీ. ఈ ప్రాజెక్టులు గనక హిట్టయితే రష్మిక రెమ్యునరేషన్ మరో స్థాయికి చేరుతుందనడంలో సందేహం లేదు.

## ఫిబ్రవరిలో నయన్ పెళ్లి ఫిక్స్!



స్టార్ హీరోయిన్ నయనతార -దర్శకుడు విఘ్నేష్ తమ లివింగ్ రిలేషన్ షిప్ ను వివాహ బంధంగా మార్చుకోబోతున్నారన్న వార్త చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. డిసెంబర్ చివర్లోనే ఒక్కటి కాబోతున్నారని ప్రచారం జరిగింది. ఇప్పుడు అందుతున్న లేటెస్ట్ అప్డేట్ ప్రకారం.. ఫిబ్రవరిలో వారిద్దరూ కొత్త జీవితంలోకి అడుగు పెట్టబోతున్నారని తెలుస్తోంది. తమిళ దర్శకుడు విఘ్నేష్ శివన్-నయనతార చాలా కాలంగా డేటింగ్ చేస్తున్నారు. దాదాపు ఐదేళ్ల నుంచి వీరి సహజీవనం కొనసాగుతోంది. ఈ క్రమంలో వారి వివాహం గురించి గతంలో చాలాసార్లు వార్తలు వచ్చాయి. కానీ.. అవి నిజం కాలేదు. అయితే.. కోలీవుడ్ మీడియా ప్రకారం విఘ్నేష్-నయన్ ఈ ఫిబ్రవరిలోనే వివాహం చేసుకోవాలని యోచిస్తున్నారట. ఈ పెళ్లి హిందూ క్రైస్తవ సాంప్రదాయాల ప్రకారం జరుగుతుందని తెలుస్తోంది. కాగా.. ఈ వేడుక భారీగా నిర్వహించట్లేదట. కేవలం పరిమిత సంఖ్యలో బంధుమిత్రుల ను తమ వివాహానికి ఆహ్వానిస్తారని సమాచారం. వీరి వివాహం త్వరగా జరగాలని ఇద్దరి తల్లిదండ్రులు కోరుకుంటున్నారని అందుకే వీరు త్వరగా పెళ్లి పీటలు ఎక్కబోతున్నారని సమాచారం. త్వరలోనే నయన్-విఘ్నేష్ కలిసి ఓ ప్రకటన విడుదల చేసే అవకాశం ఉందని కోలీవుడ్ మీడియా కోడై కూస్తోంది.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989